వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 22, ఫిబ్రవరి 2026 16 పేజీలు


## కాంగ్రెస్ వైపు వలసలు.

మంత్రి సీతక్క సమక్షంలో బీజేపీ,బీఆర్ఎస్ నేతల చేరిక..



2లో



# సర్వం కోల్పోయి రోడ్డున పడలేం..!

మా భూములపై అధికారుల పెత్తనం ఏంటి...?

సర్వేల పేరుతో రైతులను గోసపెడుతున్న రెవెన్యూ శాఖ...! 30 మీటర్ల వెడల్పుతో రోడ్ మార్కింగ్...

20 మీటర్లు తప్ప ఇంచు కూడా ఇవ్వమని తేల్చి చెప్పిన భూ నిర్వాసితులు...!

అభివృద్ధికి అడ్డు కాదంటున్న రైతులు... పుష్కరాల్లో భూమి కోల్పోయి నష్టపోయామంటున్నా నిర్వాసితులు...

ఐటీ మంత్రి శ్రీధర్ బాబు దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని వేడుకోలు...

మహాదేవపూర్, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దక్షిణ కాశిగా పేరుగాంచిన కాళేశ్వరం దినదినం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుంది. తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గం కావడం వారి సతీమణి శైలజ రామయ్యర్, దేవాదయా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉండడంతో కాళేశ్వరంపై ప్రత్యేక దృష్టి సారించారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ ఆలయాన్ని సుందరీ కరుస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా కాళేశ్వరానికి చెందిన స్థానిక భూ నిర్వాసితులు ఆవేదన చెందుతున్నారు.

2లో

## రైతులపై ఏదీ క'రుణ'?

రోజు...రేపు మాపు ..
అంటూ సోషల్ మీడియాల్లో పోస్టుల చక్కర్లు...

రబీ సీజన్ ముగుస్తున్నప్పటికీ అందని పెట్టుబడి సహాయం..

ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్న రైతన్నలు...

చిట్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా డబ్బుల కోసం రైతన్నలు కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు ముగిసిరానంతరం రైతుల ఖాతాల్లోకి రబి సీజన్ కు సంబంధించిన ఆర్థిక సహాయం అందుతుందని ఎదురుచూసిన రైతన్నలకు నిరాశే మిగులుతుంది. సోషల్ మీడియాలో రైతు భరోసా డబ్బులు రేపు... జమ అవుతాయని అసత్యపు ప్రచారాలతో రైతన్నలు దిన దిన గండంగా ఎదురుచూస్తూ ఉండడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ నుండి రైతు భరోసా చెల్లింపులపై నిర్ణీత గడువు తో కూడిన ప్రకటన రాకపోవడం విమర్శలకు తావిస్తుంది. పంటల సీజన్ ల ప్రారంభ సమయంలో అందించాల్సిన రైతుల పెట్టుబడి సహాయం రబీ సీజన్ ముగుస్తున్నప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంపై రైతులు తీవ్రస్థాయిలో ప్రభుత్వపై మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా నిధులను పెంచి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు కాకుండా పోయాయి.



2లో

రైతు భరోసా కోసం.. రైతన్నల ఎదురుచూపు...!

## సృష్టి అంతట భగవంతుడు కొలువై ఉంటాడు



2లో

శ్రీ త్రిదండి రాముసుజ చిన్న జీయర్ స్వామి

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపన

మొక్కులు చెల్లించుకున్న రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్

రేగొండ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : భగవంతుడు ఇక్కడ అక్కడ అని కాకుండా సృష్టి అంతటా కొలువై ఉన్నాడని, మనిషిలోనా కూడా పరమాత్ముడు ఉంటాడని శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. మూడు రోజులుగా మండలంలోని శ్రీ కొడవటాచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆలయ పున ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం తెల్లవారుజామున శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపన వేడుకలు వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రాచరణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంబాభిషేకం, మహా పూర్ణహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడ్డాయి.

# సర్వం కోల్పోయి రోడ్డున పడలేం..!

మొదటిపేజీ తరువాయి

### సర్వం కోల్పోయి రోడ్డున పడలేం..

కాళేశ్వరం అభివృద్ధిలో భాగమవుతున్న గ్రామానికి చెందిన భూ నిర్వాసితులను వట్టించుకునే నాథుడే లేనట్టుగా ఉంది. ఈ వ్యవహారం గత సంవత్సరం మే నెలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సరస్వతి పుష్కరాలలో గ్రామం అభివృద్ధి చెందాలనే ఆలోచనలతో ప్రభుత్వానికి భూ నిర్వాసితులు పూర్తి సహకారం అందించారు. వారికి అధికారులు నష్ట పరిహారం అటు ఉంచితే వారి భూమిలో తాత్కాలికంగా నిర్మించిన కంకర రోడ్డును తీసివేయలేని పరిస్థితి. ఇట్టి విషయమై కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రెవెన్యూ శాఖ అధికారుల చుట్టూ పలుమార్లు ప్రదక్షిణలు చేసిన ఫలితం శూన్యం అయిందని రైతులు వాపోతున్నారు. అదే సాకుతో మళ్లీ 30 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణానికి పలు శాఖల అధికారులు మార్కింగ్ చేశారు. వారిని రైతులు అడ్డుకొని 30 మీటర్ల వరకు భూమి ఇవ్వలేమని అధికారులతో వాగ్వాదానికి దిగారు. సర్వం కోల్పోయి రోడ్డున పడలేమని 20 మీటర్ల రోడ్డు వెడల్పుకు పూర్తి సహకారం అందిస్తామని, దానికి మించి ఇంచు కూడా ఇవ్వమని అధికారులకు తేల్చి చెప్పారు.

### సర్వేల పేరుతో రైతులను గోసపెడుతున్న అధికారులు...

గత వారం రోజుల నుండి రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ దేవాదాయశాఖ అధికారులు సర్వేల పేరుతో భూ నిర్వాసితులను గోసపెడుతున్నారని నిర్వాసి తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం ఎంత చెల్లించడంమో అధికారుల వద్ద సరియైన ప్రణాళిక లేదని సర్వేలు చేస్తూ కాలం వెళ్ల దీస్తున్నారని, నష్టపరిహారం అందించకపోగా చేలలోనుండి నిర్మించిన తాత్కాలిక రోడ్డును తీసివేయలేక సాకులు చెప్తున్నారని రైతులు తెలిపారు.

### 30 మీటర్ల వెడల్పుతో రోడ్డుకు మార్కింగ్..

వీఐపి ఘాట్ నుండి ప్రధాన ఘాట్ వరకు 30 మీటర్ల వెడల్పుతో రోడ్డుకు అధికారులు శనివారం మార్కింగ్ చేశారు. భూ నిర్వాసితులు కలుగజేసుకొని 30 మీటర్ల వెడల్పుకు మేము అంగీకరించమని, అలా జరు గుతే మేము జీవిస్తున్న నివాసాలతోపాటు భూమిని కూడా కోల్పోతామని అన్నారు. 20 మీటర్ల రోడ్డు వెడల్పుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

### అభివృద్ధికి అడ్డు కాదంటున్న భూ నిర్వాసితులు...

గ్రామం అభివృద్ధి చెందడంలో భూ నిర్వాసితులు కీలకపాత్ర పోషిస్తారని యువరైతు నగునూరి రమేష్ గౌడ్, అన్నారు. రాబోయే సరస్వతి అంత్య పుష్కరం, అదేవిధంగా 2027 లో జరగబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వానికి మా వంతు సహకారం అందిస్తామని, అభివృద్ధి విషయంలో మేము అడ్డుపడమని వారు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ఆలయాన్ని పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడమని, మా భూములలో నిర్వహిస్తున్న రోడ్డు నిర్మాణాలను భూ నిర్వాసితులకు నష్టం వాటిల్లకుండా సమయాలోచనలు చేసి అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేయాలని వారు కోరారు. ఈ క్రమంలో రోడ్డు వెడల్పు 20 మీటర్ల పైన పెంచి నిర్వాసితులను ఇబ్బందులకు గురి చేయొద్దని, అధికారులు చేస్తున్న భూ సర్వేలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేయాలని కోరుతామని వారు అన్నారు.

### గత సరస్వతీ పుష్కరాల్లో తీవ్రంగా నష్టపోయాం...

గత సంవత్సరం నిర్వహించిన సరస్వతీ పుష్కరాలలో భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోయామని భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలిఫ్యాడ్ కొరకు వీఐపీ ఘాట్ వద్ద మాచర్ల కిరణ్ కుమార్ స్థలంలో నిర్మించి వదిలేశారని, పంట వేయకుండా తీవ్రంగా నష్టపోయామని అన్నారు. గతంలో అధికారులు నిర్మించిన నిర్మాణాలు తాత్కాలికమేనని అధికారులు చెప్పగా, ప్రస్తుతం అట్టి నిర్మాణాలని తీసివేయాలని అధికారులను పలుమార్లు కోరగా వారు అంగీకరించలేదని తెలిపారు. గత తప్పిదాలను దృష్టిలో ఉంచుకొని భూ నిర్వాసితులకు అధికారులు అన్యాయం చేసే విధంగా కాకుండా న్యాయం చేసే దిశగా ఆలోచనలు చేయాలని వారు కోరారు. ప్రస్తుతం సర్వే నిర్వహిస్తున్న అధికారులు ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లకుండా సొంత నిర్ణయాలు తీసుకొని భూ నిర్వాసితులను నష్టపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ లను కలిసి మా గోడు వెళ్లబోసుకుంటామని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ తహసీల్దార్ రామారావు, జేపీఓ పూతల శ్యామ్, ఆర్ ఐ రఘు, ఇరిగేషన్ శాఖ అధికారులు, భూ నిర్వాసితులు మాచర్ల అరుణ్, గంధసిరి లక్ష్మీ నారాయణ, ముంగి బాబు, నగునూరి శరత్, పాల్గొన్నారు.

# పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సేవాలాల్

### రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

### సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని నృత్యం చేసిన మంత్రి

**వరంగల్ సిటీ ఫిబ్రవరి21 ప్రభాతవార్త** పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కొనియాడారు.సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ పరిధి 19 వ డివిజన్ కాశీబుగ్గ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి పాల్గొని బంజారాలతో కలిసి నృత్యాలు చేశారు.సంత్ సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డోలు వాయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డిటిడిఓ నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం గురువు సంత్ సేవాలాల్ అని ఆయన ను జగదాంబ మాత గా బంజారాలు భావిస్తారని అన్నారు.తన జీవితాన్ని సమాజ సేవ కోసం అంకితం చేశారని ఆయన చేసిన సామాజిక సేవలు సంస్కరణలు అనేకం అని సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువే కాదని బంజారాల జాతిని చైతన్యం చేసిన గొప్ప మహనీయుడని తెలిపారు.ఆ కాలంలో మూఢనమ్మకాలను జంతు బలులను తీవ్రంగా వ్యతిరేకించారని, జీవ హింస మహా పాపం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యపానం ధూమపానం మనిషి తో పాటు గా కుటుంబాలను నాశనం చేస్తాయని వాటిని విడనాడాలని సేవాలాల్ సూచించారని అన్నారు. మహిళలకు సమాన గౌరవం ఇవ్వాలని ప్రబోధించిన మహనీయుడు సంత్ సేవాలాల్.ప్రకృతి వైద్యం తో అనేక మందిని రోగాల నుండి విముక్తి కలిగించారని అన్నారు. బంజారా బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారి అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు. నగరం లో బంజారాల కోసం సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణం తో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు ఇందుకోసం జిల్లా కలెక్టర్,మేయర్ లతో చర్చించి ఏర్పాటు కు సహకరిస్తామని అన్నారు. ఈ సందర్భం గా బంజారా ప్రతినిధులు మంత్రి, మేయర్ అధికారులు కార్పొరేటర్ లు మీడియా ప్రతినిధులను బంజారాల సంప్రదాయ తలపాగా లను ధరింపజేసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో జయంతి కమిటీ సభ్యులు,కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కోసం.. రైతన్నల ఎదురుచూపు...!

### రోజు...రేపు మాపు .. అంటూ సోషల్ మీడియాల్లో పోస్టుల చక్కర్లు...

### రబీ సీజన్ ముగుస్తున్నప్పటికీ అందని పెట్టుబడి సహాయం..

### ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్న రైతన్నలు...

**చిట్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా డబ్బుల కోసం రైతన్నలు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు ముగిసిరానంతరం రైతుల ఖాతాల్లోకి రబీ సీజన్ కు సంబంధించిన ఆర్థిక సహాయం అందుతుందని ఎదురుచూసిన రైతన్నలకు నిరాశే మిగులుతుంది. సోషల్ మీడియాలో రైతు భరోసా డబ్బులు రేపు... జమ అవుతాయని అసత్యపు ప్రచారాలతో రైతన్నలు దిన దిన గండంగా ఎదురుచూస్తూ ఉండడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ నుండి రైతు భరోసా చెల్లింపులపై నిర్ణీత గడువు తో కూడిన ప్రకటన రాకపోవడం విమర్శలకు తావిస్తుంది. పంటల సీజన్ ల ప్రారంభ సమయంలో అందించాల్సిన రైతుల పెట్టుబడి సహాయం రబీ సీజన్ ముగుస్తున్నప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంపై రైతులు తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా నిధులను పెంచి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు కాకుండా పోయాయి. తదనంతరం బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చెల్లించిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులను చెల్లిస్తూ వచ్చింది . రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తొలి ఖరీఫ్ డబ్బులను చెల్లించకుండా కాలం వెళ్లదీసినట్లు రైతులు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. సీజన్ ప్రకారం రైతులకు ప్రతి ఏడు ఖరీఫ్, రబీ సీజన్ లకు ఎకరాకు రూ 6 వేల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. రబీ సీజన్ గడుస్తున్నప్పటికీ రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ కాకపోవడంపై ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా 1 24 496 మంది రైతులు ఉన్నారు. ప్రతి ఏటా సీజన్ ల వారిగా రూ 144.10 కోట్ల రైతు భరోసా నిధులు మంజూరి కావాల్సి ఉంది. అయితే వివిధ కారణాలతో 1 15 961 మంది రైతులకు రూ 139.54 ఒట్ల నిధులు జమ అవుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా రైతు భరోసా నిధులు ప్రభుత్వం ఎప్పుడు చెల్లిస్తుందో అనే మీమాంసలో రైతులు పడ్డారు. సీజన్ ముగుస్తున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో పెట్టుబడి సహాయం కోసం రైతన్నలు ఎదురుచూడడం పరిపాటిగా మారింది. రైతన్నలు ఆరుగాల కష్టపడి పండించిన పత్తి పంటలు దిగుబడి రాక అనేక నష్టాల్లోకి కూల్పోయి ప్రైవేటు అప్పులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. గత ఏడాదితో పోలిస్తే మిర్చి పంటల కు ఆశించిన మేరకు ధరలు లేకపోవడం వల్ల మిర్చి విస్తీర్ణాన్ని రైతులు పూర్తిగా తగ్గించారు. ఈ నేపథ్యంలో అధిక వర్షాల వల్ల మిర్చి పంటలు, దెబ్బతిని , దిగుబడులు రాక మిర్చి రైతులు కుదేలవుతున్నారు. ఉత్పత్తి లేని సమయంలో మిర్చి పంటలకు రేటు ఆశించిన స్థాయిలో కనబడడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. దిగుబడులేని పత్తి పంటలను తొలగించి రైతన్నలు, వచ్చిన నష్టాలను పూస్తో కోస్తూ భక్తి చేసుకునేందుకు మొక్కజొన్న పంటలను విరివిగా సాగు చేశారు. సాగుచేసిన మొక్కజొన్న పంటలకు విద్యుత్తు సమస్యలు తీవ్రస్థాయిలో చేరుకుని, పంటలు ఎండిపోయే పరిస్థితులు గోచరిస్తున్నాయని రైతన్నలు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందించే రైతు భరోసా నిధులు చెల్లిస్తే పెట్టుబడులకైన వాడే వారమని రైతులు ఎదురుచూస్తూ చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రైతు భరోసా నిధులను మంజూరు చేసి, ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత జిల్లా స్థాయి అధికారులను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు

### సృష్టి అంతట భగవంతుడు

# కొలువై ఉంటాడు

### శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి

### వైభవంగా లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపన

### మొక్కులు చెల్లించుకున్న రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్

**రేగొండ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** భగవంతుడు ఇక్కడ అక్కడ అని కాకుండా సృష్టి అంతటా కొలువై ఉన్నాడని, మనిషిలోనా కూడా పరమాత్మడు ఉంటాడని శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. మూడు రోజులుగా మండలంలోని శ్రీ కొడవటాచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆలయ పున ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం తెల్లవారుజామున శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపన వేడుకలు వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రాచరణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంభాభిషేకం, మహా పూర్ణహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ కాదు అని, మానవులు అన్ని రకాల సేవలు చేయాలని అప్పుడే భగవంతుడు కృప కలుగుతుందని తెలిపారు. మొక్కులు చెల్లించుకున్న శాసనసభాపతి గడ్డం ప్రసాద్ మండ లంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న ఆలయ పున ప్రతిష్టాపన కార్యక్రమానికి శనివారం తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ హాజరయ్యారు. ఆలయ అర్చకులు స్పీకర్ ప్రసాదును పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ మంచి చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.15 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దుకు స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా అదనపు నిధులు మంజూ రుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవాలయాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దేవాల యాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాక సామాజిక ఐక్యతకు ప్రతీకలని అన్నారు. శనివారం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపన కార్యక్రమం లో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. కొడవటంచలోని ఈ చారిత్రక దేవాల యం పున ప్రతిష్ట జరగడం శుభసూచకమని తెలిపారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, దేవాలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్, పొన్నం రవి, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైపు వలసలు.

### మంత్రి సీతక్క సమక్షంలో బీజేపీ,బీఆర్ఎస్ నేతల చేరిక..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త:** మంత్రి సీతక్క సమక్షంలో శనివారం కన్నాయిగూడెం మండలం భూపాలపూర్ గ్రామానికి చెందిన సుమారు 25 మంది బీఆర్ఎస్ నాయకులు, అలాగే ఏటూరునాగారం మండల కేంద్రం ఆకులవారి ఘనపూర్ గ్రామాలకు చెందిన సుమారు 85 మంది బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొత్తం సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలను మంత్రి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ఏటూరునాగారం మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న, కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, సీనియర్ నాయకులు చిటమట రఘు, బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు, జిల్లా కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్



చెన్నారావుపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

నేటి విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత నల్గొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రొఫేసర్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఉప్పరపల్లి పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫేసర్ మాట్లాడుతూ ముందుగా తాను ఈ పాఠశాలలో చదివిన రోజులను పొందిన జ్ఞానాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతి పూర్తి కాగానే ఆసక్తి గల విద్యార్థులు పాలిటెక్నిక్ డిప్లమా తీసుకోవడం ఎంతో మంచిదన్నారు. తక్కువ ఖర్చుతోనే సాంకేతిక విద్యను అందుకోవచ్చున్నారు. అనంతరం బిటెక్‌లో నేరుగా చేరవచ్చున్నారు. ఒకపక్క ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించడమే కాక ఉన్నత విద్యను సైతం పొందవచ్చునన్నారు. దీనిపై సందేహాలను అనుమానాలను తొలగించుకోవాలన్నారు. అలాగే పాఠశాల హెచ్ఎం జయ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. అమీనాబాద్ గ్రామానికి చెందిన మండల్ నాయకుడు కడుదురి సంపత్ రెడ్డి నానమ్మ కడుదురి రాజమల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. అలాగే లింగగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ ముఖ్య నాయకులు ఓరుగంటి నర్సింగరావు ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఈ ఘటన పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. మృతదేహాలపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, నెక్కొండ మండల సీనియర్ నాయకులు గటిక అజయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, కడారి సాయిలు, పరకాల రాజన్న, లింగగిరి సర్పంచ్ మేడబోయిన రజిత కుమారస్వామి, మండల నాయకులు ఎర్ర మల్లారెడ్డి, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్, గొర్ల సంఘం అధ్యక్షులు కడారి బీరయ్య, మండల ఉపాధ్యక్షులు మరాటి రాజు, గ్రామ యూత్ అధ్యక్షులు మురహరి రంజిత్, ముసుకు ఐలయ్య, ఎర్ర రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని బొబ్బిరోనిపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ మల్లంపల్లి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా డా. భరత్‌కుమార్ 63మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే ఎలాంటి వ్యాదులు దరిచేరవన్నారు. ఈ వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండా కాలంలో బయటికి వెళ్లే ముందు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. బయటికి వెళ్లి ఇంటికి రాగానే చల్లటి నీరు త్రాగవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎం కోమల తదితరులు ఉన్నారు.

## దాసరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



నెక్కొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

నెక్కొండ మండల బిఆర్ఎస్ నాయకులు దాసరి. శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంఘాని.సూరయ్య, సీనియర్ నాయకులు వీరస్వామి, కారింగుల సురేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వీరభద్రం, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గిరగాని శ్రీనివాస్, వార్తా రిపోర్టర్ డెక్క సాయికుమార్,సూలం సారయ్య, మూసిన మాధవ్, సంపత్, జితేందర్ రెడ్డి, బొల్లెపెల్లి శ్రవణ్, వినోద్, ఈదునూరి దిలీప్, రాపాక . వీరన్న, సుభాష్, ఎండి పాషా, అభియాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నెక్కొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

నెక్కొండ మండలం లావుడ్యా వాగ్యనాయక్ గ్రామ పంచాయతీకి చెందిన లావుడ్యా ఈర్యలక్ష్మిల ప్రథమ కుమారుడు వెంకన్నసంధ్య వివాహ వేడుకకు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి,కారింగుల సురేష్ గౌడ్, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నెక్కొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని గేటుపల్లికి చెందిన బాధవత్ బిక్షపతి ఇటీవల మరణించగా శుక్రవారం కుటుంబ సభ్యులను నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. వారితో పాటు తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి,కారింగుల సురేష్ గౌడ్, గొల్లపల్లి సర్పంచ్ మైల కుమార్, ఉప సర్పంచ్ కత్తుల సదానందం, మాజీ సర్పంచ్ దార సింగ్, జవహర్లాల్, లాలు అఖిల్ నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంత్గగత సీసీ రోడ్లకు శంకుస్థాపన

ఖానాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



బుధరావుపేట గ్రామంలో అంతరగత సిసి రోడ్లకు శంకుస్థా పన, మహిళా కమ్యూని టీ భవనమును ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. మహిళలను కోటేశ్వరులను చేయాలనే లక్ష్యంతో, ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగా మొదటి ఏడాదిలోనే లక్ష్యానికి మించి రూ. 21600 కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందజేశామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 బస్సులు ఇచ్చి, ఆర్టీసీతో ఒప్పందం చేయించి మహిళా సంఘాలను వ్యాపారంలో భాగ్యస్వాములను చేశామన్నారు. పెట్రోల్ బంకులకు యాజమాన్యులను చేశామని, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి టిజెఎస్ పరామర్శ



దుగ్గొండి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన రడం సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతుని కుటుంబాన్ని కుమారులు రడం సదానందం, రడం శ్రీనివాస్, రడం రాంబాబులను టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో టిజెఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్, టిజెఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొనగాని రవీందర్‌గౌడ్, గుంటి రామచందర్, జిల్లా నాయకులు సోల్తి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి బెస్ట్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ పరామర్శ



దుగ్గొండి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేటకు చెందిన నర్సంపేట పాత్రికేయులు రడం శ్రీనివాస్, సదానందం, రాంబాబు ల తండ్రి రడం సారయ్య ఇటీవల మృతిచెందగా శనివారం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ పులి దేవేందర్ ముదిరాజ్, ఫౌండేషన్ మిత్రులు కలిసి కుటుంబాన్ని పరామర్శించారు. సారయ్య గౌడ్ చిత్రపటానికి పూల మామలతో నివాళులర్పించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రడం సారయ్య అందరి వాడు అని, ఆయన కమ్యూనిస్ట్ భావజాలంతో ఎంతో మందికి ప్రేరణ అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు పిట్టల కుమారస్వామి, మేక నవీన్, దండు అఖిల్, సీనియర్ జర్నలిస్ట్ లు: ఉగ్గిడి శివుడు, అబ్బు వెంకట్ రెడ్డి, పాలంచ సత్య నారాయణ, వంచ రాజేందర్ రెడ్డి, పిట్టల కుమారస్వామి కాసర్ల నర్సింహ రెడ్డి, కిరణ్, మధు, అనంతుల రమేష్ గౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్, నరహరి రాజేందర్ రెడ్డి, కాట శ్రీనివాస్ ముదిరాజ్, శీలం మహేష్ బాబు గౌడ్, శీలం ఆదిత్య గౌడ్, కొడారి రవి, జినుకల కిరణ్ కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి మోటార్ సైకిల్‌పై నుంచి కింద పడిన గర్భిణి మహిళ

నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త




నర్సంపేట నుండి కమ్మపల్లి వెళ్తున్న క్రమంలో నాగుర్ల పల్లె గ్రామం సమీపంలో బండి పై వెళ్తున్న కమ్మపల్లి గ్రామానికి చెందిన దంపతులు మోతె ప్రశాంత్‌లావణ్య భార్య లావణ్య అదుపుతప్పి కింద పడిపోవడంతో అటుగా వెళ్తున్న భారతీయ జనతా పార్టీ నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగులు అంబేద్కర్ గమనించి 108 వాహనానికి సమాచారం అందించి 108 వాహనం వచ్చేవరకు దగ్గరుండి వారిని దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కిందపడిన మహిళ నాలుగు నెలల గర్భిణి కావడం విశేషం తన తలకి గాయమై తీవ్ర రక్తస్రావం జరుగుతుంటే వెంటనే అప్రమత్తమైన తనుగుల అంబేద్కర్ వారిని హుటాహుటిన హాస్పిటల్ కు తరలించారు. ఇలా ఎక్కడ ఏమైనా ప్రమాదాలు జరిగిన చోట ప్రత్యక్షమై అంబేద్కర్ వారి ప్రాణాలను కాపాడటంతో పలువురు అతనిని ప్రశంసిస్తున్నారు.




# చింతకానిలో పచ్చదనం వైపు అడుగులు

**ఉపాధి హామీ నిధులతో నర్సరీ ఏర్పాటు**

**చింతకానిలో నర్సరీ పనుల ప్రారంభం**

**పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదాం**

**నర్సరీని ప్రారంభించిన సర్పంచ్ రేవెల్లి పద్మ**

కాటారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని గ్రామ పంచాయతీలో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నర్సరీని ఏర్పాటు చేశారు. ఈ నర్సరీ పనులను గ్రామ సర్పంచ్ రేవెల్లి పద్మ సమ్మయ్య మరియు ఉప సర్పంచ్ కాటారపు



రాకేష్ గౌడ్ శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరియాలని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన హరితహారం లక్ష్యంగా ఈ నర్సరీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు పర్యవేక్షణలో ఉపాధి హామీ కూలీలు ప్లాస్టిక్ సంచులలో మట్టిని నింపి, విత్తనాలు నాటడానికి సిద్ధం చేస్తున్నారు. ఈ నర్సరీలో వివిధ రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు మరియు నీడను ఇచ్చే మొక్కలను పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవెల్లి పద్మ మాట్లాడుతూ.. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామంలో నర్సరీని ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అన్ని విధాల అండగా ఉంటాం

**మృతురాలి కుటుంబానికి సర్పంచ్**

**బండారి నర్సింగం భరోసా**

మల్హర్ రావు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల కిషన్ రావు పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జోడు వెంకటస్వామి కుమార్తె జోడు అక్షిత దశదినకర్మ శనివారం జరగగా వారి కుటుంబాన్ని పెద్ద తుండ్ల గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిన్న వయసులో అక్షిత మృతి చాలా బాధాకరమన్నారు. అధైర్య పడవద్దు ఆదుకుంటామని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బియ్యాని రాజమోళి, జంబోజు సంధ్యారాణి రవీందర్, తాటికొండ కేశవ చారి, బియ్యాని శ్రీవాణి కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు**

**ఘనంగా హ్యూమన్ రైట్స్ సేవా కార్యక్రమం**

**పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ**

మలహార్ రావు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు జ్యోతిష్య రెడ్డి ఆదేశాల మేరకు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు వీరమనేని సంపత్ రావు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 80మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి, పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో విద్య ద్వారానే మార్పు సాధ్యమని, పేద విద్యార్థులకు తమ వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు నైతిక మద్దతునిచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ సేవా కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జనరల్ సెక్రటరీ రాజేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు మంజుల రెడ్డి, సభ్యులు అశోక్, ప్రసాద్, కుమార్, రాజాబాపు, అశోక్, నాగరాజుతో పాటు కళాశాల బోధన సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు పరీక్షా సామగ్రి అందించినందుకు విద్యార్థులు, సిబ్బంది హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.




## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మల్హర్ రావు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో గల పాత రుద్రారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన జాడి తిరుపతి( వెంకటేష్) కుటుంబాన్ని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితేల రాజయ్య మరియు రుద్రారం గ్రామ సర్పంచ్ చంద్రగిరి సంపత్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యం, 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాడి అనసూయ సమ్మయ్య, జాడి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల చంద్రమోహన్, చిగురు సదయ్య, ప్రభాకర్, నరేందర్, మహేందర్, జాడీ చిన్న రాజయ్య, మంతెన సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి బావిలో పడి వ్యక్తి మృతి

**కాటారం మండలం గుమ్మల్లపల్లి సమీపంలో ఘోర ప్రమాదం**

కాటారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కాటారం మండలం గుమ్మల్లపల్లి సమీపంలో విలాసాగర్గుమ్మల్లపల్లి రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన బైక్ ప్రమాదంలో మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన సూరం తిరుమల్ రెడ్డి (42) మృతి చెందాడు. బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన ఘటనలో తిరుమల్ రెడ్డి బావిలో పడి ప్రాణాలు కోల్పోయాడు. మంథని నుంచి తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదం...గూడూరు గ్రామానికి చెందిన వేమునూరి అరుణ్ కుమార్ తన మేనమామ అయిన తిరుమల్ రెడ్డితో కలిసి బైక్పై మంథని గ్రామానికి వెళ్లారు. అక్కడ న్యాయవాదితో భూమి తగాధ విషయంగా మాట్లాడి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అరుణ్ కుమార్ బైక్ నడుపుతుండగా, వెనక్కి కూర్చున్న తిరుమల్ రెడ్డి ఎగిరిపడి పక్కనే ఉన్న బావిలో పడ్డాడు. అరుణ్ కుమార్ అక్కడే స్పృహ కోల్పోయాడు. కుటుంబ సభ్యుల సమాచారంతో బావి శవం గుర్తింపు...గంటన్నర తర్వాత స్పృహ తిరిగి వచ్చిన అరుణ్ కుమార్ తన కుటుంబ సభ్యులకు ప్రమాద వివరాలు చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని తిరుమల్ రెడ్డి(42) బావిలో పడ్డాడని గుర్తించారు. అర్ధరాత్రి వరకు బావిలో శవం తేలాడుతూ కనిపించింది. మృతుడి తల్లి బుచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

## పాఠశాల స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించాలి

కాటారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శనివారం స్థానిక పాఠశాలల స్కావెంజర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఏపిసి చైర్మన్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వినతి పత్రం అందజేశారు.

**ప్రధాన డిమాండ్లు మరియు నిరసన..:** ప్రభుత్వ పాఠశాలల్లో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న స్కావెంజర్లకు సరైన వేతనాలు అందడం లేదని, విధుల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమను రెగ్యులరైజ్ చేయాలని లేదా కనీస వేతనం అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల స్కావెంజర్ల సంఘం అధ్యక్షురాలు ఇటికల రాజమణి నేతృత్వంలో సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..స్కావెంజర్ల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలని, విద్యార్థుల ఆరోగ్యానికి బాధ్యత వహిస్తూ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుతున్న తమ బతుకుల్లో వెలుగు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సమత, ఉపాధ్యక్షురాలు బోరేం సురక్క, సభ్యులు రావుల బొందయ్య, అంకుమల్లు తదితరులు పాల్గొన్నారు.

**యూనియన్ మద్దతు..:** తెలంగాణ జిల్లా పరిషత్ పాఠశాలల స్కావెంజర్స్ అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యనమళ్ళ ప్రవీణ్ కుమార్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాజయ్య ఈ కార్యక్రమానికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కావెంజర్ల సమస్యలపై త్వరలోనే ఉన్నతాధికారులను కలవనున్నట్లు వారు తెలిపారు.

## నేడు మహాదేవపూర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మహాదేవపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ కీలక సమాచారం అందించింది. సబ్ స్టేషన్లలో అత్యవసర మరమ్మత్తులు చేపట్టనున్న కారణంగా నేడు ఆదివారం మధ్యాహ్నం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు తెలిపారు .ముఖ్యంగా మహాదేవపూర్, సూరారం మరియు పెద్దంపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో మధ్యాహ్నం 3:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ లైన్ల నిర్వహణ మరియు సాంకేతిక సమస్యల పరిష్కారం కోసమే ఈ కోత విధిస్తున్నట్లు పేర్కొన్నారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి సాయంత్రం 5 గంటల తర్వాత సరఫరాను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. కావున వినియోగదారులు ఈ సమయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

# ఉద్యమ కారుల గుర్తింపు కై చట్టబద్ధత కమిటీని వెంటనే ఏర్పాటుచేయాలి.

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

శనివారం హైదరాబాద్ లోని భాషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లొ తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది అని ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ మరియు తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ వ్యవస్థాపకులు గోధుమలు కుమార్ స్వామి స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. గోధుమల కుమార స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటనను స్వాగతిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మెన్ మరియు తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ వ్యవస్థాపకులు గోధుమల కుమార స్వామి మాట్లాడుతు తెలంగాణ ఉద్యమ సంఘాల పోరాట ఫలితంగానే రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం పట్ల చేసిన ప్రకటన అని ఐక్యకార్యాచరణ కమిటీ మంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నామని తెలియచేశారు. ఆనాటి ఉద్యమకారుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని. తెలంగాణ అమర వీరుల



త్యాగాలపైనే నేడు తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేలాయిస్తున్నామనే విషయం మర్చి పోకుండ మంత్రి వర్యులు ప్రకటించిన ప్రకటనను కాల యాపన చేయకుండా ఉద్యమ సంఘాలతో ముఖ్యమంత్రి గారితో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించుటకు చట్టబద్ధత కమిటీని వేసి ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమకారుల సమావేశంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతు ఉద్య మ సంఘాల పోరాట ఫలితమే మంత్రి గారి ప్రకటన అని కేవలం ప్రకటనకే సంబుర పడొద్దని ఉద్యమ కారులను గుర్తించుటకు ప్రభుత్వం ఒక చట్టభద్దత కమిటీటిని ఏర్పాటుచేసి ప్రభుత్వ నిజాయితీని నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఆకాంక్షల కోసం ఉద్యమ సంఘాలన్నీ ఒకే వేదిక మీదకు రావడం ఒక మంచి పరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. సిపిఐ యం.యల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గద్దం సదానందం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల సంఘాల డిమాండ్ లు న్యాయసమ్మతమైనవని వాటిని తమ పార్టీ బల పరుస్తున్నదని నొక్కి చెప్పారు. ఉద్యమ సంఘాలన్నిఒక్కతాటిపైకి వచ్చి తమ డిమాండ్లను సాదించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నో ఆశలు ఆకాంక్షల తో అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో గతంలో గెలిచిన టి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమంతో పాటు అనేక వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండన్నర ఏండ్లు గడిచి పోయాయి. కాబట్టి వెంటనే తన వాగ్దాలను వెంటనే అమలు పరుచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉద్యమ ఐక్యకారణ కమిటీ నాయకులు గుండమల్ల శ్రీను, విష్ణు, టియుజేఏసి టియుఎఫ్ రాష్ట్ర నాయకులు కొంతం యాదిరెడ్డి, జగదీష్, శ్రీకాంత చారి తండ్రి వెంకట చారీ, చాపర్తి గాద్గే, కోతి మాధవి, బిసి ఉద్యమకారిణి జ్యోతి, జానకీ రెడ్డి,సంధ్య, శ్యాం సుందర్ , రాంబాబు, జంగయ్య గౌడ్, డోలక్ యదగిరి, బి వెంకన్న, రెహమాన్ అలీ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలి



**నర్మెట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

గ్రామాభివృద్ధికి అధికారులు బాగాస్వాములై తోడ్పాటు అందించాలని డాక్టర్ పగిడిపాటి రాజు అన్నారు. ఆగపేట పంచాయితీ కార్యాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యం, వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమం, పారిశుధ్యం, నీటి సరఫరా, ఉపాధిహామీ, విద్యుత్‌శాఖ, ప్రజా పంపిణీ శాఖలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సి న చర్యలపై సర్పంచ్ పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్ కుమార్, ఏపీఓ బీర్యాని రమాదేవి, ఏఎన్‌ఎం, పంచాయతీ కార్యదర్శి పూల శ్రీకాంత్, ఏఎన్‌ఎం సరిత, లైన్ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఈసీ కృష్ణ,హెచ్‌ఎం మహసిన్, రేషన్ డీలర్ సక్రు, అంగన్వాడీ టీచర్ విజయరాణి, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్

**ఆత్మకూరు ప్రభాత వా ర్తఫిబ్రవరి 21**

ఆత్మకూరు గ్రామ మాజీ సర్పంచ్ వంగాల స్వాతి-భగవాన్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్‌తో కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నాగెల్లి రాజు బాబాయి నాగెల్లి పాణి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతిచెందిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అలాగే వంగాల స్వాతి, భగవాన్ రెడ్డి, పాపని రవీందర్ తలో



రూ.2000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి రాజు, ఎర్ర తిరుపతిరెడ్డి, మృతుని బంధువులు మరియు ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## లింగంపల్లిలో మహిళా భవనంకు భూమిపూజ



**చిల్పూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలంలోని లింగంపల్లి, రాజవరం గ్రామాలలో మహిళ సంఘాలకు కమ్యూనిటీ భవనాలను ఏర్పాటు చేయడానికి రూ.20లక్షల నిధులతో శనివారం భూమిపూజ చేయడం జరిగిందని పంచాయతీరాజ్ ఏఈ పి శ్రీనివాస్ తెలిపారు. ఈకార్యక్రమంలో చిల్పూరు దేవస్థానం ఆలయ ట్రస్ట్‌బోర్డ్ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఏపీఎం నరేందర్, లింగంపల్లి సర్పంచ్ భూక్య సునీతా లాలునాయక్, మాజీ సర్పంచ్ ఎదునూరి రవీందర్, సమ్మక్క చైర్మన్ కండ్లకోళ్ల శ్రీనివాస్, కండ్లకోళ్ల బాలరాజు, మాటూరి శ్రీనివాస్, నరేందర్, రచ్చ రవీందర్, సిఏలు రజిత, మహిళా సంఘ వివోలు మహిళాసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల పరిరక్షణ పథకం 2015 అమలు

## రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బాణావత్ అనూ ష

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:నల్సా 2015 పథకం గిరిజన హక్కుల పరిరక్షణ గిరిజనులకు ఉచిత న్యాయ సహాయం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ మరియు అటవీ హక్కుల చట్టం అమలును సులభతరం చేస్తుంది అని హన్మకొండ పి.సి.ఆర్ చట్టం పరిధిలోని ప్రత్యేక జె.ఎఫ్.సి.ఎం (మొబైల్)కమ్‌రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, శ్రీమతి బాణావత్ అనూష తెలియజేసారు. శనివారం హనుమకొండ లోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నల్సా (గిరిజన హక్కుల పరిరక్షణ మరియు అమలు) పథకం 2015 గురించి న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి అందులో ఉండే విషయాల గురించి వెల్లడించారు. దేశంలోని గిరిజన ప్రజలకు న్యాయం అందుబాటులో ఉంటుంది అని మరియు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కాపాడుతుంది అని భూమి కోల్పోవడం, అటవీ హక్కుల గుర్తింపు మరియు దోపిడీ నుండి రక్షణ మరియు ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం, న్యాయవాదులను ఏర్పాటు చేయడం, పారాలీగల్ వాలంటీర్ల ద్వారా అవగాహన, చట్టపరమైన సలహాలు మరియు కోర్టు కేసులలో సహాయం అందిస్తూ, వారి సామాజికఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది అని, లోక్ అదాలత్ ద్వారా వివాదాల ఎలా పరిష్కారం



చేస్తారో మరియు ఈ పథకాన్ని రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థలు జిల్లా న్యాయ సేవల అధికార సంస్థలు ద్వారా అమలు చేస్తారు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఏ కిరణ్ సింగ్, హనుమకొండ ఎస్.ఐ. కే సతీష్ , ఏ.ఎస్. ఐ. ఎన్. రఘున రెడ్డి, మరియు ప్రిన్సిపాల్ ఎన్. పద్మిని మరియు కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

# సేవాలాల్ మార్గమే మన మార్గం కావాలి

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప తాత్వికవేత్త, సామాజిక సంస్కర్త, గోర్ బంజారా జాతి ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. నాటి హైదరాబాద్ రాజ్యంలో బంజారాల వర్తక వ్యాపారాలకు స్వేచ్ఛ కల్పించాలని, పశువుల మేతకు ఎలాంటి అడ్డంకులు లేకుండా జీవించే హక్కు కల్పించాలని సేవాలాల్ మహారాజ్ కోరిన విషయాన్ని వివరించారు. ఆయన విజ్ఞప్తిపై నిజాం రాజు బంజారా హిల్స్ ప్రాంతాన్ని ఇనాం గా ఇచ్చి, స్వేచ్ఛగా వినియోగించుకునే హక్కు కల్పించినట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ రాథోడ్, జిల్లా అభివృద్ధి అధికారి ప్రేమలత, వి.ఎన్. నాయక్, జై సింగ్ రాథోడ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి బంక సరళ సంపత్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు బంక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత




**జనగామ రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

జనగామ మండలం పసరమడ్ల గ్రామానికిచెందిన చాపల యాదగిరి అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఈవిషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కుమారస్వామి యాదగిరి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా స్థాయి ప్యానల్ టీంలో ఏజెన్సీ ఉపాధ్యాయులు

## హర్షం వ్యక్తం చేసిన టీఎస్ ఎటిఎఫ్





**వెంకటాపురం ప్రభాతవార్త** విద్యా వ్యవస్థను బలోపేతం కోసం ప్రత్యేక ప్యానల్ టీం ను జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసింది. జిల్లా విద్యాశాఖ ప్యానల్ టీంలో ఏజెన్సీ ఉపాధ్యాయులు ఎంపిక కావడంతో టి ఎస్ ఎటిఎఫ్ నాయకులు వర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటాపురం(నూగురు) మండలం ఏంపియుపిఎస్ ఉప్పెడు పాఠశాల నుండి కోరం సంతోష్ కుమార్ , ఎంపిపిఎస్ మరికాల పాఠశాల నుండి బొగ్గుల లక్ష్మయ్య ను ఎంపిక చేసినట్లు జిల్లా ఉల్లాస్ టాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు తెలిపారు. జిల్లా విద్యాశాఖలో ప్యానల్ టీమ్ గా ఎంపిక అయినా ఉపాధ్యాయులను వెంకటాపురం మండల విద్యాశాఖ కార్యాలయంలో అభినందన సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం టిఎస్ ఏటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కారం రాంబాబు, కుచ్చింటి ఇందిరాదేవి అధ్యక్షతన నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉల్లాస్ టాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై టీఎస్ ఎటిఎఫ్ ఒక ప్రత్యేకమైన విజన్ తో ముందుకు పోతుందన్నారు. జిల్లా చివర మండలమైన వెంకటాపురం మండలం నుండి ప్యానల్ టీం లో ఎంపికైన ఉపాధ్యాయులు కోరం సంతోష్ కుమార్, బొగ్గుల లక్ష్మయ్య ను అభినందించారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తూ, సృజనాత్మకత నైపుణ్యతలను వెలికి తీసే విధంగా ముందుకు సాగాలన్నారు. టిఎస్ ఏటి ఎఫ్ నాయకులు కారం రాంబాబు కుచ్చింటి ఇందిరాదేవి మాట్లాడుతూ జిల్లా స్థాయి ప్యానల్ టీం లో ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్యానల్ టీం ఎన్నికైన ఉపాధ్యాయులు కోరం సంతోష్ కుమార్, బొగ్గుల లక్ష్మయ్య ఇరువురు మాట్లాడుతూ మా సేవలను గుర్తించి సన్మానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విధుల పట్ల తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు లక్ష్మి, విజయలక్ష్మి, నాగేశ్వరరావు, రామ్మూర్తి ,సరూప రాణి ,విజయలక్ష్మి ,పుష్పలత, సరిత ,రమేష్ ,శాంతకుమారి, శైలజ, మోనిక, శ్రీదేవి, ప్రమీల ,రజిని ,మధుసూదన్ ,సర్వేస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఘడి కామరాజు ఇల వేల్పుల పండగ

**వాజేడు ప్రభాతవా ర్త**







వాజేడు మండలం లోని చెరుకూరు గ్రామంలో ఆదివాసీ ఇలవేల్పు ఘడి కామరాజు పండుగను 18 19 20 21 తేదీలలో నాలుగు రోజులపాటు ఎంత భక్తి శ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా ఆధ్యాత్మిక వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ ఆదివాసీల ఇలవేల్పుల పండగలో పాయం అట్టం మండప వంశస్థులు వాజేడు వెంకటాపురం మండలాలలోని ఆదివాసులు పెద్ద ఎత్తున పాల్గొని అత్యంత ఘనంగా జరుపుకున్నారు ఈ ఇలవేల్పుల పండగ ఒక మహోత్సవంగా చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచే విధంగా ఈ జాతర నిర్వహించినట్టు తెలిపారు. సుమారు 50 సంవత్సరాల క్రితం చేకూరు గ్రామంలో గడి కామరాజు పండుగ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో దీపాలంకరణ పూల తోరణాలు మంగళ వాయిద్యాలు నడుమ ఉత్సాహభరితంగా వేడుకలు జరిగాయి అన్నారు .మొదటి రోజు కార్యక్రమాలు స్వామి వారి ప్రతిష్ట స్థాపన నిర్వహించామన్నారు. గ్రామ పెద్దలు ప్రతినిధులు సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. రెండవ మూడవ రోజు ప్రత్యేక అభిషేకాలు అర్చనలు హారతులు మొక్కల కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించారు. నాలుగో రోజు మహా పూర్ణాహుతి , సమిష్టి హారతి తీర్థ ప్రసాదం వితరణతో ఈ కార్యక్రమం మహోత్సవం ముగిసినట్లు పెద్దలు పేర్కొన్నారు. ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో నిర్వహణ కమిటీ సభ్యులుగా పాయం వేణుగోపాల్ ,పాయం ఆంజనేయులు, అట్టం శ్రీనివాస్, ఆ శివకృష్ణ ,మడప మధు, పాయం సత్యనారాయణ, పాయంజానికి రావులు కృషి చేశారు . ఈ కార్యక్రమం విజయవంతంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# శివాలయం ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశం.

## పసర సర్పంచ్ సుమల



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామంలో శివాలయం ఏర్పాటు కోసం ఆదివారం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వ హిస్తున్నట్లు సర్పంచ్ సుమలత సక్రనాయక్ తెలిపారు. శనివారం మీడియాతో సుమలత మాట్లాడుతూ పసర గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామస్తులతో ఆదివారం రోజున ఉదయం 10.30 గంటలకు గ్రామ పంచాయతీ వరణంలో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన శివాలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున పసర గ్రామంలో గల ఆలయ నిర్మాణ ఆసక్తి గల శివ భక్తులు పాల్గొని కమిటీ నిర్మాణం చేసుకోవాలని అన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## మద్దాలి నాగమణి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం మీడియాతో నాగమణి మాట్లాడుతూ, ఉదయం 11:00 గంటలకు కన్నాయి గూడెం మండలం దేవాదుల ప్రాజెక్టు పర్యటనకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున ములుగు జిల్లాలోని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ మహిళా నాయకులు అందరూ బతుకమ్మ చీరలు కట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ఆహ్వానం పలికి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ములుగు వార్త

# ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన సర్పంచ్ బానోత్ నిర్మల

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



మండలంలోని గాంధీనగర్ గ్రామంలో శనివారం ఇషా కేర్ హాస్పిటల్ వారి సహకారంతో గాంధీనగర్ గ్రామపంచాయతీ ఆవరణములో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు, గాంధీ నగర్ గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న క్యాంపును ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ మారుమూల గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత వైద్యం అందించడానికి ముందుకు వచ్చిన ఇషా కేర్ హాస్పిటల్ యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు, సుమారు 160 మంది రోగులను వైద్యులు పరీక్షలు చేసి మందులు అందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు తేజవత్ హుని లకావత్ ఈర్య, కూరాకుల సురేష్, మాలోత్ శంకర్ కార్యదర్శి భారతి ఇషా కేర్ డాక్టర్, ప్రేమ్ సింగ్ వేణు సిబ్బంది పాల్గొన్నారు

# పూసురు గ్రామంలో పుష్కరఘాట్ నిర్మాణం చేయాలి

## వాజేడు ఎంపీడీఓ కి వినతిపత్రాన్ని అందచేసిన పూసురు సర్పంచ్ దబ్బకట్ల. సుమన్



**ప్రభాత వార్త వాజేడు** రాబోయే 2027 సంవత్సరంలో వచ్చే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని పూసురు గ్రామం నందు పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని వాజేడు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి విజయ కి పూసురు సర్పంచ్ దబ్బకట్ల.సుమన్ వినతిపత్రాన్ని అందజేశారుపూసురు గ్రామ సరిహద్దు నుండి గోదావరి నది ప్రవాహం ఉండటం వలన ,వర్ష కాలం,ఎండాకాలం కూడా పూసురు గ్రామ దరి(ఒడ్డు)వెంటనే నీరు ఉంటుంది కాబట్టి పుష్కర ఘాట్ ఏర్పాటు చేయటం వలన ప్రజలకు భక్తులకు నిరంతరం ఉపయోగపడుతుంది కావున పూసురు గ్రామంలోని గోదావరి నది దరి వెంట పుష్కర ఘాట్ నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి సర్వే చేసి తగిన ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపించాలని వాజేడు ఎంపీడీఓ ని సర్పంచ్ దబ్బకట్ల.సుమన్ గారు కోరారు ఆయన వెంట పూసురు గ్రామస్థులు బడే షణ్ముఖరావు, కవిరి చందర్రావు తల్లడి నానబాబు పాల్గొన్నారు

# చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** చిన్న తరహా పరిశ్రమల స్థాపన చాలా సులభమని, వాటి స్థాపనకు యువత ముందుకు రావాలని వాణినికేతన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ డైరెక్టర్, డాక్టర్ దేవరాజు వెంకట రావు అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంట్రీ ప్యునర్ షిప్ డెవలప్ మెంట్ సెల్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ కరీంనగర్ వారు సంయుక్తముగా నిర్వహించిన ఎంట్రీ పీనర్ షిప్ అవేర్నెస్ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థు లకు చిన్న తరహా పరిశ్రమల స్థాపనలో మెలకువలను తెలుసుకోవాలని అన్నారు. మన చుట్టూ ఉండే వ్యక్తులు చిన్న తరహా పరిశ్రమలను స్థాపించి ఎంతో అభివృద్ధి చెందారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యాపార రంగంలో, సేవా రంగంలో, పరిశ్రమల రంగంలో పలు విధములుగా చిన్న తరహా పరిశ్రమలను స్థాపించవచ్చన్నారు. కంప్యూటర్ సేవలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ తో పాటు ఇతర విషయంలో పరిశ్రమలను ప్రారంభించ వచ్చునని అన్నారు. విద్యార్థులు తమకు ఇష్టం ఉన్న రంగంలో పరిశ్రమను స్థాపించవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ఎంతో సహాయ, సహకారాలు అందిస్తున్నారని అన్నారు. యువత ముందుకు వస్తే కేంద్ర ప్రభుత్వం వారు ఆర్థిక సహాయాన్ని పలు రూపాలలో అందిస్తారని అన్నారు. పరిశ్రమల స్థాపనకు శిక్షణ ఇచ్చేందుకు పలు సంస్థలు ఉన్నాయని అన్నారు. స్థాపనకు కావలసిన అన్ని మౌళిక సదుపాయాలను సమకూర్తుందని, చిన్న తరహా పరిశ్రమల స్థాపన వలన నిరుద్యోగము తగ్గి ఉపాధి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిసి కన్వీనర్ డీన్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, డిసి కో ఆర్డినేటర్లు, అధ్యాపకులు నవీన్ చారి, కిరణ్, అమర్, కె. రాజేందర్, అనూష, రాధిక, సుభద్ర, చైతన్య, స్రవంతి, కళాశాల ఇన్నోవేషన్ సెల్ కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్, కళాశాల రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, డీన్ అకాడమిక్ డాక్టర్ జి. మల్లయ్య, అధ్యాపకుడు, డాక్టర్ శరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెల్ఫోన్ విద్యార్థులపై ప్రభావం

### కమలాపూర్ విశ్వభారతి పాఠశాలలో అవగాహన కార్యక్రమం..






**కమలాపూర్: ప్రభాత వార్త.** కమలాపూర్ మండల కేంద్రంలోని విశ్వ భారతి పాఠశాలలో శనివారం సెల్ఫోన్ విద్యార్థుల పై ప్రభావం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుండి బస్టాండ్ వద్దకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఎస్సై మధు జెండా ఊపి ప్రారంభించారు. తద్వారా విద్యార్థిని విద్యార్థులు బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలి వద్ద కమలాపూర్ గ్రామ సర్పంచ్ సతీష్, మాట్లాడుతూ, "సెల్ఫోన్ వల్ల విద్యార్థులకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి, కానీ దాని దుర్వినియోగం వల్ల విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి, తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలి" అని అన్నారు. తదుపరి గా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సిఐ పి నవీన్, ఎస్సై దిలీప్, పాల్గొని విద్యార్థులకు సెల్ఫోన్ వల్ల లాభాలు నష్టాలు సైబర్ సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. సిఐ పి నవీన్ మాట్లాడుతూ, "సైబర్ క్రైమ్ నుండి తమను తాము రక్షించుకోవడానికి విద్యార్థులు సెల్ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగంలో తమ తల్లిదండ్రుల సలహాలను తీసుకోవాలి" అని అన్నారు. సెల్ఫోన్ వల్ల లాభాలు ఉన్నాయి, కానీ దాని దుర్వినియోగం వల్ల విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమం పై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందించి నారు. ఇట్టి కార్య క్రమంలో, ప్రిన్సిపాల్ మధు, రాజు, ఉపాధ్యాయులు, ప్రవీణ్, శ్రీనివాస్, రూప, మమత, శిరీష, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...



**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;** గ్రామ దేవతల అనుగ్రహం, దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అమ్మవార్లను వేడుకున్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం లోని భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్లను ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ను వార్డు ప్రజలు, నాయకులు, యువకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్లు పొనగంటి రాము, విష్ణు, బిట్ల తిరుపతి, కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ నూతన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ని హమాలీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. వారి సమస్యలను చైర్మన్ కి వివరించి సమస్యలు పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరగా వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం రమేష్ , దిడ్డి రాము, గడ్డం దీక్షిత్ హమాలీ సంఘం అధ్యక్షులు జక్కుల రమేశ్, మల్లేష్, కుమార్, సుభాష్, పోచయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను జమ్మికుంట పోలీసులు పట్టుకన్నారు. శనివారం పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా జమ్మికుంట పట్టణంలోనీ ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీఎస్ 02 గిదీ 5023, ట్రాలీ టీఎస్ 02 గిదీ 5042 నంబర్ గల ట్రాక్టర్ లో విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి శ్రీకాంత్ అనే వ్యక్తి మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# బేటి బచావ్ బేటి పడావ్ అవగాహన

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 21**

మండలం లోని బ్రాహ్మణ వెల్లెంల హై స్కూల్, నార్కెట్ పల్లి మండలం లోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో బేటీ బచావో బేటీ పడవోకార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపించిన బాలికలకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను ప్రిన్సిపాల్ చేతుల మీదగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ వెల్లం ఎంఈఓ నరసింహా. మరియు ఉపాధ్యాయులు నార్కెట్పల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపల్ రాములు. మరియు సూపర్వైజర్ సరిత ఎం స్ కే శ్రీదేవి మేడం అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# మార్చి చివరినాటికి ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేయాలి

**కట్టంగూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రంలో మంజూరై నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను శనివారం గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్పి రాజ్ కుమార్ సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా నిర్మి స్తున్న ఇళ్లని పరిశీలించి మాట్లాడుతూ మండల వ్యాప్తం గా 758 ఇండ్లు మంజూరు కాగా ఒక ఇల్లు పూర్తి అయిందని, 145 ఇల్లు బేస్మెంట్ లెవల్లో ఉన్నాయని, 107 ఇల్లు స్లాబ్ లెవల్ లో ఉన్నాయని, 437 ఇండ్లు గ్రౌండ్ లెవెల్లో ఉన్నట్టు వెల్లడించారు.

# వలస కార్మికుల పిల్లలను గుర్తించి టీకాలు వేయాలి

### -- డాక్టర్ సజిదా పర్వీన్



**జమ్మికుంటహ్రుజురాబాద్, ప్రభాత వార్త:** ఇతర రాష్ట్రాల నుండి వలస వస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి తప్పకుండా టీకాలు వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సజిదా పర్వీన్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పలు హైరిస్క్ ప్రాంతాలను ఆమె సందర్శించారు. ఇటుక బట్టీలు, స్టోన్ క్రషర్స్, గ్రైనేట్ పరిశ్రమ, పౌల్ట్రీ ఫార్మ్లు, ఆయిల్ మిల్స్, రైస్ మిల్స్ వంటి పరిశ్రమలలో మధ్యప్రదేశ్, చత్తీస్ఘుడ్, వంటి ఇతర రాష్ట్రాల నుండి కార్మికులు వలస వచ్చి ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకుంటున్న కుటుంబాల్లో 0-16 వయస్సు గల డ్రాప్ అవుట్స్ పిల్లలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్లో జమ్మికుంట విద్యార్థికి అవార్డు

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**



జమ్మికుంట మండలంలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టాలెంట్ టెస్ట్ లో మండలంలోని 12 ఉన్నత పాఠశాలల విద్యార్థులు టెస్టుకు హాజరయ్యారు. ఈ సెన్స్ టాలెంట్ టెస్టులో జమ్మికుంట బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థి మిడిదొడ్డి సాయిక్రిష్ణ రెండవ స్థానంలో విజేతగా నిలిచారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థి సాయి కృష్ణను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అంటే మూఢ విశ్వాసాలను తొలగించి ఆధునిక టెక్నాలజీ, సాంకేతిక నైపుణ్యాల వైపు వెళ్లడమే సైన్స్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని విద్యార్థులకు సూచించారు. అనంతరం జమ్మికుంట మండలం ఫిజిక్స్ ఫోరం అధ్యక్షులు ఎం.స్వామి మాట్లాడుతూ అవని నుండి అంతరిక్షం దాకా అంతా సైన్స్ తో ముడిపడి ఉందని, సైన్స్ అంటేనే కృత్యాలు, ప్రయోగాలు, అన్వేషణలు చేయడం అని అన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపుతూ సైన్స్ సబ్జెక్టులో విద్యార్థులందరూ రాణించాలని కోరారు. సైంటిస్టుల జీవిత గాథలను పఠిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండలం ఫిజిక్స్ ఫోరం టీచర్లు సంతోష్ కుమార్, యం. స్రవంతి సూచించారు. సాయిక్రిష్ణ ను జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## కాకతీయ వన విహార్ ను సందర్శించిన అల్టిట్యూడ్ విద్యార్థులు

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి:ఫిబ్రవరి 21(ప్రభాతవార్త)**

ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు కాకతీయ వనవిహార్‌ను విద్యా విహారంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు అటవుల ప్రాముఖ్యత, అటవీ సంపద ప్రయోజనాలు మరియు సంరక్షణ అవసరంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సుమారు 89 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కాకతీయ వనవిహార్‌లో అనేక రకాల ఔషధ మొక్కలు విభిన్న జాతుల చెట్లు, విశాలమైన లోటస్ పాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రకృతి మధ్యలో విద్యార్థులు సంచరిస్తూ వృక్షజాలం, పక్షి జాలం, జీవ



వైవిధ్యం గురించి తెలుసుకున్నారు. పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు వారికి ఆనందాన్ని కలిగించాయి. అటవుల ప్రాధాన్యం గాలి కాలుష్య నియంత్రణ, వర్షపాతం సమతుల్యత, జీవ వైవిధ్య పరిరక్షణ, భూక్షయం నివారణ, వన్యప్రాణుల రక్షణ వంటి అంశాల్లో కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు మమత, స్వప్న, కావ్య, కవిత, అనుష తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీల అమలు దిశగా సీఎం కృషి

**శాయంపేట,ఫిబ్రవరి 21,(ప్రభాత వార్త)**

శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పోడిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు గణేష్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుండటంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గౌరవ పెన్షన్ తదితర హామీలను అమలు చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గిద్దమారి సురేష్, పల్లెబోయిన సారయ్య, బాసాని విద్యాసాగర్,



గిద్దమారి రామన్న, యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ, మండల యూత్ అధ్యక్షుడు ముంజల నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు ఎండి రఫీ, కోశాధికారి కానుగుల నాగరాజు, టౌన్ ప్రెసిడెంట్ రంగు మహేందర్, నమితభాజీ అశోక్ రాజ్, మహమ్మద్, తుమ్మ ప్రభాకర్, అరికెళ్ల వీరయ్య, మైలారం గ్రామ ఉద్యమకారుల అధ్యక్షుడు దూదిపాల జోగి రెడ్డి, జూపాక సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి:ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో పారదర్శకతతో కూడిన సమర్థవంతమైన పాలన అందించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి డి ఆర్డీవో శ్రీను సూచించినట్లు తెలిపారు. జిల్లాలోని సర్పంచుల కు నిర్వహించిన రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం హసన్పర్తి లోని విస్తరణ శిక్షణ కేంద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చురుకుగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి



కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టం పరిధిలో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ పన్నుల వసూళ్లు నూరుశాతం జరగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని ఆచరణలో పెట్టి రాబోయే ఐదేళ్లలో గ్రామాలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని సర్పంచులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## పత్తిపాకలో కొత్త స్టోన్ క్రషర్‌కు గ్రామస్తుల వ్యతిరేకం - సర్పంచ్‌కు వినతిపత్రం

**.శాయంపేట, ఫిబ్రవరి 21 (ప్రభాత వార్త):**

పత్తిపాక గ్రామంలోని పెద్దగుట్ట వద్ద కొత్తగా స్టోన్ క్రషర్ ఏర్పాటు చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ గ్రామస్తులు ఆదివారం సర్పంచ్ గజ్జి ఐలయ్యకు వినతిపత్రం సమర్పించారు. గతంలో క్రషర్ కారణంగా బ్లాస్టింగ్‌తో దుమ్ము ధూళి వ్యాపించి పంటలు నష్టపోయాయని, ఇళ్లకు పగుళ్లు పడ్డాయని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోయి, ప్రకృతి వనరులు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామం కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటోందని, మరో క్రషర్ ఏర్పాటుతో పరిస్థితి మరింత దారుణమవుతుందని హెచ్చరించారు. గ్రామాన్ని సస్యశ్యామలంగా కాపాడాలని కోరుతూ, అనుమతులు ఇస్తే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం



చేశారు. సర్పంచ్ గజ్జి ఐలయ్య, ఉప సర్పంచ్ తుడుం రాజు గ్రామ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కొత్త స్టోన్ క్రషర్‌కు అనుమతులు ఇవ్వబోమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక గ్రామానికి చెందిన బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, పెరుమాండ్ల సురేష్, తిరుపతి రెడ్డి, సాంబరెడ్డి, రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

## టి జి ఎస్ ఆర్ టి సి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి

**టిజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు**

**ముదిరాజ్ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: శనివారం 21/02/2026 తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యానగర్ హైదరాబాద్ లోని యూనియన్ ఆఫీస్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ప్రభాతవార్తకు తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టిజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ అన్నారు. వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, రావాల్సిన బకాయిలను చెల్లించాలని, డబుల్ డ్యూటీలకు డబుల్ వేతనం చెల్లించాలని, పెంచిన పని భారాన్ని తగ్గించాలని, కాంట్రాక్టు విధానం రద్దుచేసి రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగాలు చేపట్టాలని, వెల్ఫేర్ బోర్డులను రద్దు చేసి యూనియన్లను వెంటనే అనుమతించాలని హనుమంతు ముదిరాజ్ కోరారు. ఇట్టి సమస్యల పైన జేఏసీ 24వ తేదీ రోజు చలో సెక్రటేరియట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నందున తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో సంపూర్ణంగా పాల్గొంటుందని తెలిపారు. అందువలన రాష్ట్రంలోని అన్ని డిపోలలో ఉన్న తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ కార్మికులు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వాములయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోలి రవీందర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పీకే మూర్తి, రాష్ట్ర కార్యదర్శులు అతిక్ ,చంద్రశేఖర్, నరేందర్, సిటీ రీజినల్ నాయకులు రాజయ్య. రాజ్య లక్ష్మి మ్ర, విజయ లక్ష్మి మ్ర, జోనల్ ,రీజినల్, డిపో అధ్యక్ష కార్యదర్శులు కార్మికుల పాల్గొన్నారు.







## 70 రోజులు గడిచినా ఎదగని వరి

**. విత్తనాల మోసమా?పత్తిపాక రైతుల ఆందోళన –**

**శాయంపేట,ఫిబ్రవరి 21,(ప్రభాతవార్త):**



శాయంపేట మండలం పరిధిలోని పత్తిపాక గ్రామంలో విత్తనాల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతూ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి సీజన్‌లో నాటు వేసిన వరి పంట 70 రోజులు గడిచినా సరైన విధంగా ఎదగకపోవడంతో పెట్టుబడి మొత్తం నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన రైతులు యశోద హైబ్రిడ్ సీడ్‌ను సుమారు 45 ఎకరాల్లో, విఘ్నేశ్వర హైబ్రిడ్ సీడ్‌ను దాదాపు 95 ఎకరాల్లో నాటినట్లు తెలిపారు. ఈ విత్తనాలను ఆర్గనైజర్ దేవేందర్ రెడ్డి ద్వారా సంబంధిత సంస్థల నుంచి కొనుగోలు చేసినట్లు చెప్పారు. అయితే విఘ్నేశ్వర హైబ్రిడ్ విత్తనాలతో వేసిన వరి కర్రలు ఇప్పటికీ సరైన పెరుగుదల చూపకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని రైతులు పేర్కొన్నారు. ఈ విషయమై సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ జోక్యం చేసుకుని సంబంధిత వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ ప్రారంభించినట్లు తెలిసింది. ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టనున్నట్లు సమాచారం. రైతుల ఆందోళన నేపథ్యంలో పత్తిపాక గ్రామంలో ఉద్రిక్తత నెలకొనగా, సంబంధిత అధికారుల చర్యలపై రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## ముల్కనూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం వైద్య శిబిరాన్ని సందర్శించిన హనుమకొండ జిల్లా కలెక్టర్

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి21 (ప్రభాతవార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సందర్శించి మండలంలో ఎక్కువమంది ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. వైద్య శిబిరానికి మంచి స్పందన లభిస్తోందని, దాదాపు 1000 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కానీ ఈ వైద్య శిబిరానికి 863 మంది హాజరై పరీక్షలు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల నుండి 8 విభాగములకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులతో సహా మొత్తం 75 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారని వెల్లడించారు. అవసరమైన వారికి ఉచిత మందులతో పాటు అవసరమైన చికిత్సలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, సర్పంచులు కాలేదు శ్రవణ్ కస్తూరి సుధాకర్ గోపగోని తిరుపతి, మండల తాసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఏపీఎం వేణు, ముల్కనూర్ ఎస్సై రాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, డాక్టర్ జోష్ణ, మోనిక భార్గవ్, హైమావతి, సురేష్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో ఘనంగా తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో 9వ వార్షిక తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్" ఘనంగా ప్రారంభమైంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆచార్యులు, తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య ఈ.సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రఅనేది కేవలం గతాన్ని నమోదు చేసే ప్రక్రియ మాత్రమే కాదని, వాస్తవ ఆధారాలపై నిలిచే పరిశోధన ద్వారానే మన భవిష్యత్తుకు దృఢమైన పునాది వేయగలమని పేర్కొన్నారు. వరంగల్ నగరం తెలంగాణ చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని, కాకతీయుల కళాసంపద నుంచి ఆధునిక



సామాజిక ఉద్యమాల వరకు ఈనేల చరిత్రకు సాక్ష్యమన్నారు. తెలంగాణ చరిత్రను వెలుగులోకి తేవడంలో చరిత్రకారులు, పురావస్తు శాస్త్రవేత్తలు, రచయితలు, పరిశోధకులు చేసిన కృషిని ఆయన కొనియాడారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సోషల్ సైన్సెస్ విభాగాల డీన్ ఆచార్య బి. సురేష్ లాల్ మాట్లాడుతూ "ఆరంజ్ ఎకానమీ"లో సంస్కృతి, విలువల వ్యవస్థల ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ఆదివాసీ, గిరిజన సమాజాల చరిత్రలను వెలికితీయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆచార్య జి. వెంకటరాజం, ఆచార్య జి. సుదర్శన్ రెడ్డి,అంకంజయప్రకాశ్ మాట్లాడారు. అనంతరం "తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ 8వ వార్షిక సమావేశాల నివేదిక" నో అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆచార్య జి.దయాకర్, ఆచార్య పాండ్య భుఖ్య, సిక్కిం యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య జి. విజయకుమార్, ఆచార్య టి. దయాకర్ రావు, ఆచార్య రాజశేఖర్ బాబు, ఆచార్య వదన్నం, ఆచార్య లావణ్య, ఆచార్య బండి శ్రీనివాస్, ఆచార్య టి. మనోహర్, ఆచార్య యాదవ రెడ్డి, విశ్రాంత ఆచార్యులు ఆచార్య శ్రీనాథ్, ఆచార్య విజయబాబు, ఆచార్య పి.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల పెంపును ప్రభుత్వం నిలిపివేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**




ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంపును ప్రతిపాదిస్తూ టీఎఫ్ఆర్‌సీ ప్రభుత్వానికి నివేదించడాన్ని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఫీజుల పెంపువల్ల పేద విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరంఅవుతారని టీఎఫ్ఆర్‌సీ ప్రతిపాదనలను ప్రభుత్వం వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 19 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజుల తగ్గించడాన్ని ఏబీవీపీ స్వాగతిస్తున్నదని, కానీ 63కళాశాలల్లో ఏ ప్రతిపాదికన భారీగా ఫీజులు పెంపును ప్రతిపాదించారో ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. వేలకోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని, ఆ కారణంగా విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అన్ని కళాశాలల్లో ఫీజుల తగ్గించాలని,తప్పుడు ఆడిట్ రిపోర్ట్స్ పై విచారణచేసి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు బాకీ పడ్డ రీయింబర్స్ మెంట్,స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోత్ రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఈనెల 24న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాబ్‌మేళా

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉద్యోగ కల్పన కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 24న మెగా జాబ్‌మేళా నిర్వహించడంతో పాటు వికలాంగులకోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి శనివారం సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ వికలాంగుల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 12ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర కళాశాలల అభ్యర్థులు కూడా పాల్గొనే వీలుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఉపాధి కల్పన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ జితేందర్, డాక్టర్ నహీదా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



## జెఈఈ మెయిన్స్‌లో నాగేశ్వరరావు ట్యూషన్ విద్యార్థుల ప్రతిభ

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**



నాగేశ్వరరావు ట్యూషన్స్ భీమారం బ్రాంచ్‌లో వందమంది విద్యార్థులు విద్యనభ్యసిస్తే 99.97శాతంతో ఎం.వేదచరణ్ రెడ్డి మొదటి స్థానంలో ఉండగా అందులో 15మంది విద్యార్థులకు 99శాతం, 16మంది విద్యార్థులకు 92- 98శాతం జెఈఈ మెయిన్స్ సెషన్ వన్ 2025-26లో విజయం సాధించారని తెలిపారు. నాగేశ్వరరావు ట్యూషన్స్ చైర్మన్ పేర బోయిన రాజేంద్ర కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఈ విజయానికి కృషి చేసినటువంటి ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రావడానికి ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. ట్యూషన్‌లో విద్యార్థికి కావలసినటువంటి సమగ్రశిక్షణ ద్వారా ఈ ఫలితాలు వచ్చాయన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడానికి విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా పెట్టుకొని మావంతు ప్రయత్నం, సహకారం ఎల్లవేళలా అందిస్తామని, ఈ విజయపరంపరను కొనసాగిస్తామని కోరుకుంటున్నామన్నారు.

## సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా రుణ వితరణ కార్యక్రమం

**కాజీపేట్ ఫిబ్రవరి21(ప్రభాత వార్త)**



ప్రజలకు అతి తక్కువ వడ్డీ రేట్ తో రుణాలు మంజూరు చేయటంలో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎప్పుడు ముందుంటుందని రీజినల్ మేనేజర్, కృష్ణ మోహన్, అన్నారు. వారు మాట్లాడుతూ వరంగల్ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన దేశ వ్యాప్త రిటైల్ రుణ వితరణ కార్యక్రమం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ, వ్యక్తిగత, విద్యా రుణాలపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో (ప్రస్తుతం 7.10!! నుండి ప్రారంభం) 2026 నాటికి వివిధ రుణ వితరణ కార్యక్రమాలను అందిస్తోంది. మహిళలకు ప్రత్యేక సెంటు గృహలక్ష్మి ౣ, హోమ్ లోన్ జీతం తీసుకునే వారికి వ్యక్తిగత రుణాలు, 860 ఉన్నత విద్యా సంస్థల కోసం పీఎం విద్యాలక్ష్మి ౣ వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి.అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొని గృహ రుణ మంజూరు పత్రాలు వినియోగదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో టీ.సాయి కుమార్ చీఫ్ మేనేజర్, శివశంకర్ బ్రాంచ్ హెడ్ వరంగల్,జోన్స్ రాబర్ట్ హన్మకొండ బ్రాంచ్ హెడ్, రమేష్, నక్కల గుట్ట బ్రాంచ్ హెడ్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ" మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ " క్యాలెండర్ ఆవిష్కరణ

**గీసుగొండ ప్రభాతవార్త .**



గీసుగొండ మండలంలోని వంచనగిరి ఆదర్శపాఠశాలలో ఖిటి ఎస్ ఎంఎస్ టిఎఫ్ఖి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ఉపాధ్యా యులు మాట్లాడుతూ 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. అదే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాలఖి ప్రిన్సిపాల్ సునీత ఖి జిల్లా కన్వీనర్లు నీలాద్రి, మంజుల తదితర అధ్యాపకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు, తీర్మానాలు, సమావేశాల నిర్వహణపై శిక్షణ

### ఎంపీడీవో కృష్ణవేణి

**గీసుగొండ ప్రభాతవార్త**

గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడానికి సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు సమన్వయంతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకోవాలని గీసుగొండ మండల పరిషత్ అధికారి "వెన్న కృష్ణవేణి" అన్నారు .ఎంపీడీవో కార్యాలయంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఐదు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పనులను గుర్తింపు చేసి ప్రాధాన్యత క్రమంలో తీర్మానం చేయాలన్నారు .గ్రామసభలు, సమావేశాలు, తీర్మానాలపై అవగాహన కొరకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కమలాకర్ ,టిఓటిలు శంకరరావు ,శ్రీధర్ ,సీనియర్ అసిస్టెంట్ షాజహాన్ వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సమన్వ్లయ తో కృషి చేయాలి అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకోవాలని గీసుకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెన్న క్రిష్ణ వేణి అన్నారు.ఎంపీడీఓ కార్యాలయంలో వార్డు సభ్యుల ఐదురోజుల శిక్షణ ముగింపు కార్యక్రమములో ఆమె శనివారం పాల్గొన్నారు. వార్డు సభ్యులకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అధించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పనుల గుర్తింపు చేసి ప్రాధాన్యత క్రమములో పనులకు తీర్మానం చేయాలన్నారు.గ్రామ సభలు, ఇతర సమావేశాలు, తీర్మానల పై అవగాహన కొరకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో సూపర్ డెంట్ కమలాకర్, టి ఓ టి లు శంకర్ రావు, శ్రీధర్, సీనియర్ అసిస్ట్నెట్ షాజహాన్ వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# నేడు జిల్లాలో కేంద్రబృందం పర్యటన

**- కేంద్రప్రభుత్వ పథకాల పురోగతి.. సమాచారం సిద్ధంచేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అందించిన పథకాల పురోగతి, పూర్తివివరాలతోపాటు సమాచారం సిద్ధం చేసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. కేంద్రపథకాల అమలు తీరుతెన్నులను, తద్వారా ప్రజల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికల్పన, తదితర అంశాలను, లక్ష్యాలచేరువ వంటిని పరిశీలించుటకు కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద దేశవ్యాప్తంగా ఐదు జిల్లాలను ఎంపికచేసింది. అందులో జనగామ జిల్లా ఒకటి. ఆర్‌పీఆర్‌పీ కార్యక్రమం కింద 48కేంద్ర పథకాల అమలును సమగ్రంగా పరిశీలించెందుకు ఈనెల 23వ తేది (సోమవారం) కేంద్ర బృందం జిల్లాలో పర్యటించనున్నారని, ఈ నేపథ్యంలో వివిధ శాఖలు చేపట్టవల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం



గూగుల్‌మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు అందించిన పథకాలు పురోగతి పూర్తివివరాలు, సమాచారం సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కేంద్రబృందం సభ్యులు జిల్లాలో పర్యటించి గ్రామీణ సమృద్ధి, స్థితిస్థాపకత కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం పథకాల అమలుతీరును పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాల్లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పెంచే లక్ష్యంతో, యువతలో నైపుణ్యం, సాంకేతికత, పెట్టుబడి ద్వారా వ్యవసాయ నిరుద్యోగాన్ని పరిష్కరించడంపై దృష్టి పెడుతుంది. ముఖ్యంగా గ్రామీణ మహిళలు, యువత, చిన్న రైతులను బలవంతపు వలసలను తగ్గించడానికి లక్ష్యంగా చేసుకున్న పథకాలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను, ప్రధాన మంత్రి కిసాన్ మంధన్‌యోజన, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్‌యోజన, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, మహిళా, శిశుఅభివృద్ధి, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ, పెన్షన్ యోజన (ఏపీవై) వంటివి మొత్తం 48పథకాలకు సంబందించి జిల్లాలో అమలు చేస్తున్న పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని సంబందిత అధికారులకు కలెక్టర్ సూచించారు. కేంద్రబృందం సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, అలాగే రైతులు, రైస్ మిల్లర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యలతో, రైతులు, మహిళలతో నేరుగా కలిసి ముచ్చటిస్తారని తెలిపారు. పక్క ప్రణాళిక ప్రకారం అన్ని వివరాలను సిద్దంగా చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సఖీ -వన్‌స్టాఫ్ సెంటర్‌లో ఖాళీపోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలోని సఖీ - వన్‌స్టాప్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీచేయుటకు అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారి కొండల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి.

**1. పారా లీగల్ పర్సనల్ / లాయర్ (పోస్టు-1)..:**

న్యాయశాస్త్రంలో డిగ్రీ ఉన్నవారు / న్యాయ శిక్షణ లేదా చట్టాలపై పరిజ్ఞానం కలిగి, జిల్లాస్థాయిలో ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర మహిళా సంబంధిత ప్రాజెక్ట్ / కార్యక్రమంలో కనీసం 3సంవత్సరాల పని అనుభవం లేదా ఏదైనా న్యాయస్థానంలో కనీసం రెండుసంవత్సరాల అనుభవం ఉండాలని, గౌరవ వేతనం: రూ. 25వేలు ఉంటుందని తెలిపారు.

**2. కేస్ వర్కర్ (మహిళలు మాత్రమే) (పోస్టు -1)**

లా / సోషల్ వర్క్ / సోషియాలజీ / సైకాలజీలో బ్యాచిలర్ డిగ్రీ కలిగి ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర ప్రాజెక్ట్ / కార్యక్రమంలో మహిళలకు సంబంధించిన రంగాలలో కనీసం మూడుసంవత్సరాల పని అనుభవం ఉండాలని, స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని, గౌరవ వేతనం: రూ.20వేలు ఉంటుందని తెలిపారు.

**3. పారా మెడికల్ పర్సనల్ (మహిళలు మాత్రమే) ( పోస్టు-1)**

పారామెడిక్స్‌లో ప్రొఫెషనల్ డిగ్రీ / డిప్లొమా కలిగి, జిల్లా స్థాయిలో ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర ఆరోగ్య ప్రాజెక్ట్ / కార్యక్రమంలో మూడుసంవత్సరాల పని అనుభవం ఉండాలని, గౌరవ వేతనం: రూ.15వేలు ఉంటుందన్నారు.

**- ముఖ్యమైన వివరాలు..:**

ధరఖాస్తు తేదీలు : ఈనెల 22 నుండి మార్చి 1వ తేదీ వరకు అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా దేవాదుల క్యాంపు ఆఫీస్, సఖి వన్ స్టాప్ సెంటర్‌నందు ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు సమర్పించవలెనని తెలిపారు.

**- సమర్పించాల్సిన పత్రాలు :**

దరఖాస్తుతో పాటు ఎస్ఎస్‌సీ మెమో, విద్యార్హత పత్రాలు, అనుభవ ధృవీకరణ పత్రాల జిరాక్స్‌కాపీలను జత చేయాలని, తదుపరి వివరాలు అభ్యర్థులకు తెలియపరుస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9347186918. కాగా, నోటిఫికేషన్‌లో మార్పులు, చేర్పులు పూర్తిగా రద్దుచేయుటకు పూర్తి అధికారం జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ జనగామ జిల్లా వారికి కలదని పేర్కొన్నారు.

# నేటితో ముగియనున్న నిరుద్యోగులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ఉద్యోగాలకు అందిస్తున్న ఉచితశిక్షణ దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 22 (ఆదివారం) ఉమ్మడి వరంగల్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కె.జగన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా డిగ్రీపూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ దివ్యాంగ నిరుద్యోగులకు రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలతోపాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు ఐదునెలల పాటు ఎస్సీ స్టడీ సర్కిల్ హన్మకొండ లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తులు చేసుకొనుటకు ఈనెల 22వరకు ఆన్లైన్లో వెబ్సైట్ నందు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. చేసుకున్న వారికి మార్చి1 ఆదివారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హన్మకొండలో కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సుబేదారిలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, ఉత్తీర్ణతలైన అభ్యర్థులకు శిక్షణ ఉంటుందన్నారు. ఈ సదావకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటన ద్వారా తెలిపారు.

# పశువైద్యశిబిరం ప్రారంభించిన సర్పంచ్

**చిల్పూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలంలోని ఫతేపూర్లో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సశిబిరం ఏర్పాటు చేయగా శనివారం శిబిరంను గ్రామ సర్పంచ్ గుగులోత్ లక్ష్మీ ఉమ్లానాయక్, ఉపసర్పంచ్ గుగులోత్ రంగమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యధికారి డా. ముడికే అనేశ్ మాట్లాడుతూ శిబిరంకు తీసుకవచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింతుందని, ఈ శిబిరంలో 58పశువులు రాగా, 24ఎదకు రాని, 21దూడలకు నట్టల నివారణ మందులు, 4గెదేలకు కృత్రిమ గర్భధారణ, 12గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఫయాజ్, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంపటి రాజేశ్వర్‌రావు, గోపాలమిత్రులు రైతులు



తదితరలు పాల్గొన్నారు.

జనగామ



వార్త

# ట్రాన్స్‌జెండర్లకు పునరావాస పథకం కింద చెక్కుల పంపిణీ



**జనగామ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి కే.కోదండ రాములు ఆధ్వర్యంలో శనివారం ట్రాన్స్‌జెండర్లకు ఆర్థిక పునరావాసం, ఉపాధికల్పన లక్ష్యంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా చేతులమీదుగా జనగామ జిల్లాకు చెందిన ట్రాన్స్‌జెండర్స్‌కు ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ.75వేల చొప్పున మొత్తం మూడు యూనిట్లకు రూ.2.25లక్షలు వందశాతం సబ్సిడీతో చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం



**చిల్పూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలకేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో శనివారం అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రోచ్ఛారణల మధ్య కన్నులపండువగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవస్థాన ట్రస్టు మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ దేవస్థానం డైరెక్టర్లు గోలి రాజశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, సంగోజు శంఖరలక్ష్మీ-మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రహ్మనపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, లక్ష్మీ, మహేష్, విశాల్, అజేయ్, క్రిష్ట, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలి

**నర్మెట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**



విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ఇష్టా ఇష్టాలను తెలుసుకొని ప్రోత్సహించాలని హెచ్‌ఎం మెరుగు రామరాజు అన్నారు. మండలంలోని బొమ్మకూరు ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం నిర్వహించిన పిటిఎం కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థుల భాష గణిత నైపుణ్యాల అభివృద్ధికోసం ఇంటివద్ద తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ మాలోతు బుజ్జమ్మ చందర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి, సుజాత ఉపాధ్యాయులు, అంకం రాజకిరణ్, కృష్ణవేణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీతాదేవి, అంగన్వాడీ టీచర్, నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి కృషితో గ్రామాల్లో అభివృద్ధి బాటలు

**దుగ్గొండి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధి కోసం ఇచ్చిన మాటకు కట్టుబడిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి ఫలితంగా తిమ్మంపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల ఎన్నాళ్లనుంచో ఎదురుచూస్తున్న ఈ అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరు చేయించడంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరవ్వగా, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి గ్రామ సర్పంచ్ మోడెం శ్రీలత సీసీ రోడ్డు నిర్మాణ పనులను



అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎమ్మెల్యే ఎల్లప్పుడూ సహకరిస్తూ, గ్రామాల అభివృద్ధికి అండగా నిలుస్తున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యారన్నారు అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సిసి రోడ్ల నిధులు నిర్మానాణికి కృషి చేసిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యం వె ం ం గ ం వ డ ం ట ం తో పాటు, గ్రామానికి మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని, ప్రజలు ఎమ్మెల్యే కృషిని గుర్తిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకులు మోడీ మల్లేశం, గ్రామ ఉపసర్పంచ్ ఏ దిలీప్ తో పాటు క్లస్టర్ ఇన్చార్జులు రొట్టె రమేష్, ఒలిగే నర్సింగరావు, వార్డ్ మెంబర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంధ పాఠశాల విద్యార్థులకు విజ్ డమ్ హైస్కూల్ విద్యార్థుల విరాళం

**నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

హైదరాబాదులోని సోచ్ ఫౌండేషన్ వారి ఇట్రాడో అంధుల పాఠశాలకు విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులు 1లక్ష 13 వేల విరాళాన్ని అందజేసినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోచ్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ తాము గుడ్డి వారిని ఆదరిస్తూ తమ పాఠశాలలో వారికి బ్రెయిలీలిపి తో పాటు, క్రీడలు, సంగీతం, నాట్య కళల్లో శిక్షణను అందిస్తున్నట్లు వారు తెలిపారు. విజ్ డమ్ విద్యార్థులు 1 లక్ష 13 వేల విరాళాన్ని సేకరించి అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పాఠశాల విద్యార్థులు కేవలం



చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, సేవా గుణంలో సైతం ముందు ఉండడం గర్వనీయమని వారు తెలిపారు. ప్రతీ సంవత్సరం మా అంధ పాఠశాలకు విరాళాలు అందిస్తూ మీలాంటి వారికి మేమున్నామనే భరోసాను కల్పించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఆ భగవంతుడు పిల్లలకి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, బంగారు భవిష్యత్తునిస్తున్న ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ఎల్లవేళలా ఆయురారోగ్యాలు కల్పించాలని ఇట్రాడో పాఠశాల విద్యార్థులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తాన, వీరభద్రయ్య, హారిక, ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, పృధ్వి, అరుణ, యాస్మిన్ లతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత వార్డులను మోడల్ వార్డులుగా తీర్చిదిద్దుతాం

## -పెండెం లక్ష్మిరామానంద్

**నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

పట్టణంలోని దళిత వార్డులను మోడల్ వార్డులుగా తీర్చిదిద్దుతానని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని 30 వార్డులో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన సన్మాన కార్యక్రమంలో నూతనంగా చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన పెండెం లక్ష్మిరామానంద్ని, 30 వ వార్డు కౌన్సిలర్ మాదాసి రవిని మహిళా కౌన్సిలర్లు వేల్పుల శ్రీలత బాణాల ప్రసన్న కుమారిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని దళిత వార్డులను మోడల్ వార్డు లుగా తీర్చిదిద్దుతానని, వేసవి కాలంలో త్రాగునీటి



సమస్య లేకుండ్ఢా చూస్తానని , వార్డులలో డ్రైనేజీలు సిసి రోడ్లు విద్యుత్తు సరఫరా నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేస్తానని , అర్హులైన వారికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ మా తాతగారు పెండెం కట్టయ్య వారి కాలము నుండి నేటి వరకు 30 వ వార్డుతో విడదీయరాని సంబంధం ఉందని అన్నారు. వార్డు ప్రజల అవసరాలు, వార్డు సమస్యలను పరిష్కరించడానికి నేను ఎప్పుడూ వీ ం క ం అందుబాటులో ఉంటానని అన్నారు. నర్సంపేట పట్టణ ప్రజలకు సేవ చేసే అవకాశం మాకు రావడం ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు నాగేల్లి సారంగం , మాజీ వార్డ్ మెంబర్ కొయ్యడి సంపత్ సీనియర్ నాయకులు దూడల సాంబయ్య, గద్ద సంజీవ, గద్ద శ్రీనివాస్ గద్ద జ్యోతి, నూనె పద్మ కోమటి సరోజన జానకమ్మ గద్ద అఖిల్ నూనె బన్ను గద్ద నీఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలలో విజేతలుగా జయముఖి విద్యార్థులు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి క్రీడా పోటీలలో జయముఖి విద్యాసంస్థ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. బ్యాడ్మింటన్ విభాగంలో కె. ప్రణయ్ (ఈసీఈ) ప్రథమ స్థానం సాధించగా, రన్నింగ్ పోటీలో రెండవ స్థానం




మరియు కబ్బాడి లో రెండవ స్థానం కూడా ఆయన ప్రతిభ కనబరిచారు. 100 మీటర్ రన్నింగ్ విభాగంలో కె. ప్రదీప్ మొదటి స్థానం సాధించింది. ఈ సందర్భంగా విద్యాసంస్థ ప్రిన్సిపాల్ విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం టివిఆర్ఎన్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ వాసుదేవ మూర్తి, అనిల్, ఇంజనీరింగ్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, డీన్ అఫ్ అకాడమిక్ లీదీ హమ్మద్ పాషా, వివిధ విభాగల ఆధిపతులు, ఫీజికల్ డైరెక్టర్ వెంగల్ రావు, సతీష్ , ఫార్మసీ, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.




# మహేశ్వరంలో ప్రతీ ఆర్టీసి బస్సు హాల్టింగ్ అవ్వాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణ నూతన విలీన గ్రామం మహేశ్వరంలో ప్రతి ఒక్క ఆర్టీసీ బస్సు హాల్టింగ్ ఇవ్వాలి అని డిపో మేనేజర్ ప్రసూనాలక్ష్మికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చాలా మంది ఉద్యోగం, విద్యా, వైద్య నిమిత్తం హన్మకొండ, హైదరాబాద్కి వెళ్తుంటారు. ఆర్టీసీ బస్సులు ఆగడంలేదు ఇలా అవ్వడం వల్ల నర్సంపేటకి వచ్చి బస్సు ఎక్కడం అవుతుందని తెలిపారు. అలాగే రాత్రి సమయాల్లో హన్మకొండ నుండి నర్సంపేటకి వచ్చే బస్సులు మహేశ్వరం వద్ద ఆపటం లేదు అని వినతిపత్రంలో పేర్కొన్నారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యకి పరిష్కారం చూపించి అన్ని బస్సులు ఆపే దిశగా చూస్తా అని హామీ ఇచ్చారు. బస్సులు ఆపకుంటే అలాగే డిపో సమాచారం నెంబర్కి కాల్ చేయాలని తెలిపారు. వినతిపత్రం అందచేసిన వారిలో కౌన్సిలర్లు మాతృ రాథోడ్, భూస శిరీషరాజు, గ్రామస్తులు చెన్న భాస్కర్, బేతం అఖిల్, చిదురాల చక్రపాణి ,మోర్తాల రాజు, బొల్ల శ్రీకాంత్, చెన్న గణేష్, చేరాల ప్రదీప్, భూక్య సాయి కళ్యాణ్ పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా పరిష్కరిస్తాం

**నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



మున్సిపాలిటీలోని ఫిల్టర్ బెడ్, నల్లాల బావిని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ నర్సంపేట ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేయడమే తన లక్ష్యమని అందులో భాగంగానే నేడు ఫిల్టర్ బెడ్, నల్లాల బావులను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. మోటార్లను రిపేర్లు చేయించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు, ఈ వేసవిలో ఎటువంటి సమస్య లేకుండా నిత్యం నర్సంపేట ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యమని, తమకు సిబ్బంది సహకరించి తాగునీటి సమస్య రాకుండా పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, 30వ వార్డు కౌన్సిలర్ మాదాసి రవి, 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ర రాహుల్, భూక్య నగేష్, ఓదెల ఆనంద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన ఇంటర్నల్ టీమ్ అధికారులు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

ఇంర్నల్ టీమ్ అధికారులు మండలంలోని పలు పాఠశాలలను శనివారం సందర్శించారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా బృందం అధికారులు పాపమ్మ- ప్రభాకర్రావులు చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయం అలాగే సోషల్ వెల్ఫేర్ గురుకులాన్ని సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన రికార్డులను ఫార్మెటివ్ మార్కుల రికార్డులను మూల్యాంకన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దీనిపై ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు అందించారు. వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూడాలన్నారు. ఈ పరిశీలనలో ఉన్న అంశాల పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలెపల్లి రవి, కుంటపల్లి సంతోష్కుమార్, నల్లతీగల యాకయ్య, కొండ లక్ష్మణమూర్తి, ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్రెడ్డి, విజయలక్ష్మి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు రమేష్, వేణు, గణేష్, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, చేరాలు, భద్రు, రజిని, గ్లోరి, సుమలత, కవిత, అనూష, స్వప్న, సిఆర్పిలు సంపత్, బాలు తదితరులు ఉన్నారు.

# రైతుబడి అగ్రి షో లో భూపాలపల్లి రైతుల సందర్శన

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



భూపాలపల్లి కాటారం డివిజన్ పరిధిలో ఉద్యాన పంటలను సాగు చేస్తున్న రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించే లక్ష ్యంతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 50 మంది రైతులను హైదరాబాద్‌లో శనివారం జరుగుతున్న రైతుబడి అగ్రి షోకు తీసుకువెళ్లారు. ఈ అగ్రి షోలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను రైతులు సందర్శించి, వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న ఆధునిక పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ విధానాలపై అవగాహన పొందారు. ముఖ్యంగా వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం, ఆధునిక టెక్నాలజీ, స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్స్, విత్తనాలు ఎంపిక, ఎరువుల వినియోగ విధానాలు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే సాంకేతిక పద్ధతులను పరిశీలించారు. వ్యవసాయంలో వినియోగిస్తున్న వివిధ యంత్రాలు, పరికరాలు, పంట సంరక్షణలో ఉపయోగించే డ్రోన్లు, విత్తన కంపెనీల ప్రదర్శనలు రైతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు నూతన సాంకేతికతను తమ పంటల్లో అమలు చేయాలనే ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక సాంకేతికతను అవలంబిస్తే తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఇలాంటి అగ్రి షోలలో పాల్గొనడం రైతులకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ పూర్ ఉద్యాన అధికారి వై. మణి, విస్తరణ అధికారి రామ్ దాస్, వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి పైపు లైన్‌కు మరమ్మతులు పనులు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో మంచినీటి పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను చేపట్టారు. గ్రామంలో పైప్ లైన్ ల ద్వారా నిరంతరం గ్రామ ప్రజలకు మంచినీటి వసతిని కల్పిస్తానని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటనానని చాట్ల విజయ అన్నారు. నిరంతరం శానిటేషన్ పనులను కొనసాగిస్తూ,గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతానని,గ్రామంలో విద్యుత్ బల్బులు ఏర్పాటు కృషి చేస్తానని, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పించేందుకు కృషిచేసి అన్నారు.

## స్టడీ సర్కిల్ లో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ దరఖాస్తులు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ఉద్యోగాలకు అందిస్తున్న ఉచిత శిక్షణ దరఖాస్తులు చేసుకునాటకు చివరి తేదీ 22.02.2026( ఆది వారం ) డాక్టర్ కె జగన్ మోహన్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు దివ్యాంగ నిరుద్యోగులకు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు ఐదు నెలల పాటు ఎస్సీ స్టడీ సర్కిల్ హనుమకొండ నందు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తులు చేసుకొనుటకు ఈ నెల 22.02.2026 వరకు ఆన్లైన్లో టీఎస్ స్టడీ సర్కిల్ వెబ్సైట్ నందు దరఖాస్తులు చేసుకోవాలి అన్నారు. చేసుకున్న వారికి 01.03.2026ను ఆదివారము ఉదయం 11.00 నుండి మధ్యాహనం 1.00 వరకు హనుమకొండలో కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ సెన్స్ కళాశాల సుబేదారిలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఉత్తీర్ణతలైన అభ్యర్థులకు శిక్షణ ఉంటుందన్నారు. ఈ సదా అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు..

## విదేశీ విద్యకు షెడ్యూల్ కులాల విద్యార్థులకు దరఖాస్తులకు ఆహ్వానం

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:**

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం 202526 విద్యా సంవ్సత్సరమునకు గాను విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించుటకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో గల షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తు చేసుకొనుటకు ఆన్లైన్ వెబ్ సైట్ తెలంగాణ జీకే రాక్ డాట్ ఇన్ నందు 11 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఇందిరా తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థిని ,విద్యార్థులు తెలంగాణ ఈపాస్. ఎస్ఆర్ఈ ఆన్లైన్ నందు తేది: 31.03.2026 వరకు దరఖాస్తు చేసి అట్టి దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం కలెక్టరేట్, జయశంకర్ భూపాలపల్లి నందు సమర్పించగ ్లరని షెడ్యూల్ కులాల అధికారి ఇందిరా ప్రకటనలో తెలిపారు..

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

పోస్ట్మెట్రిక్ విద్యార్థులకు ఉపకారవేతనాలు మంజూరు కావాలంటే విద్యార్థుల బ్యాంక్ ఖాతాలకు ఆధార్ సీడింగ్, తద్వారా డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) యాక్టివేషన్ తప్ప అని పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్ పథకం కింద పేర్లు నమోదు చేసుకున్న బీసీ, ఈబీసీ విద్యార్థుల ఖాతాల్లో ఉపకారవేత నాల మొత్తం జమ కావాలంటే బ్యాంక్ ఖాతాలకు ఆధార్ నంబర్ తో చేయాలన్నీ ఈ ప్రక్రియను సంబందిత బ్యాంక్ లేదా ఎన్ పి సి ఐ పోర్టల్ ద్వారా పూర్తి చేయలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పిజి, ప్రొఫెషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్ళ అందరు విద్యార్థులకు సమాచారం అందేలా కళాశాల నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలి. సీడింగ్ అత్యవసరమని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ సంబంధిత బ్యాంక్ బ్రాంచీని సంప్రదించి గానీ, లేదా ఎన్పీసీఐ పోర్టల్ ద్వారా గానీ ఈ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఇందిర సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**మల్హర్ రావు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో శనివారం జరిగిన శేనం తిరుపతి పటేల్ పుత్రిక నిఖిత విష్ణు దంపతుల వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్, యూత్ నాయకులు అజ్మీర బాలాజీ, వార్డు సభ్యులు కామ బాపు, నాయకులు కోటా రవి గౌడ్, దేవరనేని రాజేశ్వరరావు , మేనం రాకేష్, నరుమల నవీన్, కొత్త గొల్ల రాజయ్య, అంగజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**కాటారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలానికి చెందిన తడకల రాములు కుమార్తె శృతి, వినోద్ కుమార్‌ల వివాహ వేడుక శనివారం కాటారం కేంద్రంలోని బిఎల్ ఎం గార్డెన్‌లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పుట్ట మధుకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ మండపానికి చేరుకున్న ఆయనకు వధూవరుల కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పుట్ట మధుకర్ నూతన వధూవరులను అక్షి ంతలు వేసి దీవించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట మధుకర్ వెంట బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, కాటారం, ప్రతాపగిరి సర్పంచ్ లు పంతకాని సడవలి, పూర వెంకటేశ్వరరావు, కాటారం ఉప సర్పంచ్ కొండగొర్ల బాణయ్య, ఉప్పు సంతోష్, తైనేని సతీష్, ఎస్ కె మున్నా, గంట శ్రావణ్, వంగల రాజేంద్రచారి, కూర దేవేందర్, రామిల్ల రాజు, ఎండి ముంబైజ్, ఎండీ జమీర్ మరియు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూపాలపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో వంగ కుమారస్వామి ఆధ్వర్యంలో 1996 1997 బ్యాచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి దొంతుల సురేష్ తల్లి కీ,, శే,,దొంతుల భాగ్య లక్ష్మీ ॥ 10 వ రోజు కార్యక్రమంలో సురేష్ చిన్ననాటి మిత్రులు మరియు నాడు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు కూడా అందరూ కలిసి 20,016 ఇరవై వేల పదహారు రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పట్టాభి, ఐలయ్య, బలరాం, రమేష్, మాందాటి సాంబయ్య, నళిని, ఇస్రాత్ సుల్తానా, రనిత రాజేందర్, మహేందర్, ప్రతాప్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## రేగొండ లో దొంగల బీభత్సం

### కెనాల్ పై ఉన్న 12 కరెంటు మోటార్ల చోరీ

**రేగొండ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**



రేగొండ మండల కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. మండల కేంద్రంలోని డిబిఎం 38 కెనాల్ పై రైతులు అమర్చుకున్న 12 కరెంటు మోటార్లు శుక్రవారం రాత్రి చోరీ అయ్యాయి. శనివారం తెల్లవారుజామున రైతులు పంట పొలాలకు నీళ్ల పెట్టేందుకు వెళ్లి చూడగా మోటార్లలో కాపర్ వైర్ తో సహా దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. దీంతో రైతులు లబోదిబోమంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రతి ఏటా కెనాల్ పై అమర్చిన విద్యుత్తు మోటార్లను దొంగలు ఎత్తుకెళ్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోటార్లు దొంగిలించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రపంచ తెలుగు కవుల మహాసభలో పాల్గొన్నవి రచయిత పుట్టకొక్కుల రవీందర్

**చిట్యాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని జడల్ పేట గ్రామ శివారు భీష్మ నగర్ కాలనీకి చెందిన కవి రచయిత చిత్రలేఖన ఆర్టిస్ట్ పుట్టకొక్కుల రవీందర్ ప్రపంచ తెలుగు కవుల మహాసభలలో పాల్గొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల మహాసభలు శనివారం జరిగాయి. పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సుమారు 500 మంది కవులు, కళాకారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు , పొట్లూరి హరికృష్ణ లేనిన్ శ్రీనివాస్ , తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కవిత్వంలో కవిత్వమే తమ ప్రపంచం గా జీవిస్తూ మానవ వికాసానికి సమాజ, ప్రకాశానికి, సాహితీ సృజన చేస్తున్న రవీందర్ ను ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. తెలుగు భాష సౌందర్యాన్ని తన రచనలతో స్పృశిస్తున్న రవీందర్ ను ప్రపంచ తెలుగు కవుల సంఘం, త్రివర్ణ ఫౌండేషన్ అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రం, జ్ఞాపకను అందజేశారు.

# సోషలిజం ద్వారానే సామాజిక న్యాయం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**

సోషలిజం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం రేడ్ బుక్‌డే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ కారల్ మార్క్స్, ఎంగిల్స్ 1848ఫిబ్రవరి 21న కమ్యూనిస్టు ప్రణాళిక



విడుదల చేసిన రోజని అన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక ఒక సిద్ధాంతాన్ని మాత్రమే ఇవ్వలేదని ఆ వెలుగులో ప్రపంచాన్ని గమనించే చూపునిచ్చిందన్నారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం అవుతున్న ఫలితంగా కార్పోరేట్ శక్తులు ప్రభుత్వాల కంటే బలంగా మారుతున్నాయని అన్నారు. రాబోయే కాలంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాల్లో కార్యకర్తలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, మండల కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమకారులకు ఇచ్చిన హామిని అమలు చేయాలి

**గార్ల,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**



గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు ఉద్యమకారులను ఆదుకోవాలని మండల ఉద్యమకారుల సంఘం నాయకులు కోరారు. శనివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ప్రత్యేక కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. త్వరితగతిన కమిటీ వేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమరాజు జగదీష్, గార్ల మండల అధ్యక్షులు ఎస్.కె జాలిమియా, టౌన్ అధ్యక్షులు దార్ల మల్లిబాబు, ఇర్రి రవి, కామన్ శ్రీనివాస్, శివాజి, నాగచారి, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

**గార్ల,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**



గార్ల మండలకేంద్రంలో ఎస్ఎంహెచ్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ కోరారు. శనివారం గార్ల పర్యటనకు వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గార్లలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఖమ్మం చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి విద్యార్థులు వస్తున్నారని విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల వసతిగృహం శిధిలావస్థలో ఉందని రానున్న వర్షాకాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడనున్నారని నూతన బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాని డిమాండ్ చేశారు. పొన్నం సదా, ఇరుగు నాగరాజు, దొడ్ల రాంబాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 25న వాహనాల వేలంపాట

**మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**

సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వరంగల్ డిప్యూటి కమిషనర్ అంజన్‌రావు, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ ఆదేశాల మేరకు ఈ నెల 25న జిల్లా ఎక్సైజ్ స్టేషన్‌లో బహిరంగ వేలం పాటు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. వాహనాల వేలంపాటలో పాల్గొనే వారు వాహనాలను ముందుగా చూసుకొని వాహన ధరలో 50శాతం డిపాజిట్ చేయాలన్నారు. వేలంపాటలో వాహనం రానియెడల డిపాజిట్ తిరిగి ఇవ్వడం జరుగుతుందని, వాహనం వచ్చి తీసుకొని యెడల కట్టిన డిపాజిట్‌ను జప్తు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 21 నుండి 25 ఉదయం 9గంటల వరకు ధరఖాస్తు స్వీకరిస్తారని, వేలంపాటలో వాహనం తీసుకున్న వారు అదేరోజు మొత్తం డబ్బులను జీఎస్టీతో కలిపి చెల్లించాలని తెలిపారు.

## జగ్గుతండా పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి

**బయ్యారం,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**

బయ్యారం మండలం జగ్గుతండా గ్రామ పంచాయతీ పరిధిలో లబ్ధిదారులకు శనివారం ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులతో కలసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరి సొంతింటి కలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. విడుతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మక్కల దుర్గారావు, కంద్రాతి యాకేష్, ఈసం పావని, బానోత్ స్వాతి, ధర్మసోత్ కవిత, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రెడ్యాల కు నేడు సీఎం రేవంత్ రెడ్డి రాక

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 21,ప్రభాత వార్త :**

మహబూబాబాద్ జిల్లా లోని రెడ్యాల గ్రామానికి చెందిన వెన్నం రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించగా, మృతుని కుటుంబ సభ్యులను, కుమారులు టీ పీ సీ సీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టీ వీ గ్రూప్ ఆఫ్ చైర్మన్ వెన్నం విజయ్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పరామర్శించనున్నట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, జిల్లా డి సీ సీ అధ్యక్షులు భూక్య ఉమా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయలన్నారు.

## నిమ్మాని.అశ్విత, ప్రదీప్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,నాగరాజు

**కాజిపేట్ ఫిబ్రవరి21(ప్రభాత వార్త)**



వడ్డేపల్లి లోని పి.జి.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నిశ్చితార్థ వేడుకలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు, విజయ కుమారి, కుమార్తె అశ్విత,ప్రదీప్, నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని,మూడుముళ్ల బంధంతో ఒక్కటవబోతున్న జంటను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్.నాగరాజు ఈ సందర్భంగా కొత్త జీవితాన్నిప్రారంభించబోతున్న వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి,సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షి ంచారు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి:ఫిబ్రవరి21(ప్రభాతవార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రజా గ్రంథాలయంలో యునెస్కో ప్రకటించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమదేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూరిబా బాలికల విద్యాలయం భీమదేవరపల్లి కేజీబీవి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అలాగే దాతల విరాళాలుగా అందిన పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా శాంతా బయోటిక్స్ ఎండీ వరప్రసాద్ రెడ్డితో పాటు ఇతర దాతలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ మాతృభాషపై పట్టు ఉంటేనే ఇతర భాషలపై కూడా పట్టు సాధించగలమని, అందుకే ప్రతి విద్యార్థి తన మాతృభాష అయిన తెలుగులో ప్రావీణ్యం సంపాదించుకోవాలని సూచించారు.ఈ వేడుకల్లో వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మోహన్, సి ఆర్ పి శ్రీకాంత్, శివాజీ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం

**గార్ల,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**



ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజు అధ్యక్షతన ఘనంగా మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజు మాట్లాడుతూ శిశువు తల్లి పాలు త్రాగుతూ తల్లి ముఖం నుండి అలవడిన శబ్దాలను అనుసరిస్తూ ఎలాంటి కష్టం లేకుండా నేర్చుకునే భాషను మాతృభాష అంటారని తెలిపారు. పరభాష ద్వారా విద్యాబోధన సోపానాలు లేని సౌదం లాంటిదని నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగుర్ అన్నట్లు గుర్తు చేశారు. మాతృభాషను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగూర్, డాక్టర్ ఎం. రామ్మోహన్ రావు, డాక్టర్ చార్లీ, రాజేష్, సుందరయ్య, రామకోటేశ్వర రావు, స్వరూప రాణి, మేఘన, అనూష, లావణ్య, అధ్యాపకేతరులు సి హెచ్ పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**చిన్నగూడూరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్నగూడూరు సర్పంచ్ బత్తెం రమేష్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీ డ్రైనేజిలో చెత్తచెదారం పెరుకపోవడంతో సర్పంచ్ బత్తెం రమేష్ పంచాయతీ సిబ్బందికి కాలువలో చెత్తను తొలగించి బ్లీచింగ్ వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ఇంట్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకొని వృధాగా పోయే నీరు అందులోకి పంపించాలని రోడ్లపైకి వదలడం ద్వారా ప్రజలు రోగాల బారిన పడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జినక శేఖర్, గణేష్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్లకొండ అదామ్, పంచాయతీ సిబ్బంది కిరణ్, గణేష్, రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఇచ్చిన వరం పండ్లు

**ముస్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్**

తొర్రూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ప్రకృతి మనకు ఇచ్చిన అపురూప వరం పండ్లు అని నిత్యజీవితంలో ఆహారంలో పండ్లను భాగంగా చేసుకుంటే నిండు ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమని ముస్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ సూచించారు శనివారం. డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో ఫ్రూట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు 102 రకాల పండ్లను ప్రదర్శించారు. ఏ పండులో ఏ ప్రయోజనం దాగి ఉందో చార్టుల రూపంలో విద్యార్థులు వివరించారు. ముస్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ తో కలిసి చైర్మన్ శ్రావణ్ మాట్లాడారు. నేటితరం ఆరోగ్యకరమైన ఆహారానికి దూరమవుతుందని, ప్యాకేజ్, జంక్ ఫుడ్ కు బానిస అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు పండ్లను భాగంగా చేసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. నిత్యం పండ్లు తీసుకోవడం వల్ల విటమిన్లు ఖనిజాలు పీచు పదార్థాలు లభించి గుండె జబ్బులు క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరవన్నారు. అనంతరం కరెస్పాండెంట్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సీజన్లో దొరికే పండ్లను తినడం తరతరాలుగా వస్తున్న ఆరోగ్య అలవాటు అన్నారు కానీ మారుతున్న సమాజంలో పిల్లలు జంక్ ఫుడ్ కి అలవాటై పండ్లకు దూరమవుతున్నారు. దాన్ని నివారించడానికి ఈ ఫ్రూట్స్ డే ఏర్పాటు చేశామన్నారు సూచించారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను పాఠశాల యాజమాన్యం సత్కరించారు. డైరెక్టర్లు నాగిరెడ్డి, సంపత్, సునీత, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఇమ్మడి రాంబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కౌన్సిలర్ రాజుకు యాదవుల సన్మానం

నెల్లికుదురు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మహబాద్ జిల్లా కేంద్రంలో 28వ వార్డు కౌన్సిలర్గా యాదవ ముద్దుబిడ్డ బొల్లు రాజు గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా గొర్రెల పెంపకందార్ల జిల్లా డైరెక్టర్, మండలంలోని మేచరాజుపల్లి యాదవసంఘం నాయకులు దుబార్ల సాయిలు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....ఎంతోమంది హేమహేమీలు పోటీలో నిలపడ్డ గుర్తింపు ఉన్న మంచి నాయకునిగా, ప్రజల మనిషిగా 28వార్డులో గెలిచి యాదవసంఘం కీర్తిప్రతిష్టలు పెంచిన యాదవ నాయకుడు బొల్లు రాజు అని కొనియాడారు. ఈ మేరకు మానుకోటలో శనివారం ఘనంగా శాలువతో సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పుర్, గుండ్రాతిమడుగు గొర్ల పెపంకందార్ల సొసైటీ అద్యక్షులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, వర్కుట్టి శ్రీను, నక్క హరీష్ యాదవ్, గొలువపు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ముగిసిన శిక్షణ

ఇనుగుర్తి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు మరియు వార్డు సభ్యుల కోసం చేపట్టిన శిక్షణా కార్యక్రమం ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ముగిసింది. ఫిబ్రవరి 17 నుండి ఐదు రోజులుగా జరిగిన ఈ శిబిరంలో సుమారు 114 మంది వార్డు సభ్యులు ఉత్సాహంగా పాల్గొని శిక్షణ పొందారు. శిక్షణలో గ్రామ పంచాయతీ రిజిస్టర్ల నిర్వహణ, సమావేశాల నిర్వహణ, నిధుల వినియోగం మరియు వార్డు సభ్యుల విధులుబాధ్యతలపై లోతైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి వార్డు సభ్యులు తమకు చక్కని శిక్షణ అందించిన ట్రైనర్ మరియు సీనియర్ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ శిక్షణ తమకు ఎంతో విజ్ఞానాన్ని ఇచ్చిందని, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో పార్థసారథి, శిక్షకులు సత్యనారాయణ మరియు 14 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వాగ్దేవి లో ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

వాగ్దేవి పాఠశాలలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాద్యాయుల్లా చక్కని ప్రతిభ కనబరుస్తూ.. అందరి మన్ననలు పొందారు.. మండల కేంద్రంలోని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ లో శనివారం నాడు "స్వయం పరిపాలనా దినోత్సవం" ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య తెలిపారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించడం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. హెచ్ఎం గా రక్షి త్, కరస్పాండెంట్ గా తహసీన్ కలెక్టర్ గా ఆఫ్షన్ మారిఫా, డీఈవోగా అయాన్ తేజ్. ఎంఈవోహా లేహ్యా సాయి, రిషి, సుభాన్, బ్లెస్సినా, వర్షిత్, రిత్విక్ లు అధికారులుగా వ్యవహరించారు. బోధనలో మంచి నైపుణ్యం కనబరిచిన వారికి బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు




## దేవాదులపై నిరక్ష్యం

**బీఆర్ఎస్ నేత నాగజ్యోతి**

**పర్యటనలతో ప్రయోజనం లేదని సిఎం పర్యటనపై విమర్శలు**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు మరోసారి ములుగు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి, మంత్రుల జిల్లా పర్యటనల వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదని ఆమె పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్టుకు ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించకుండా జిల్లాలో పర్యటించే నైతిక అర్హత సీఎం కి లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెండు సంవత్సరాల్లో దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పటివరకు ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయలేదని, రైతులకు సరిపడా సాగునీరు అందించలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి, మంత్రుల వైఫల్యం వల్ల దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండు సంవత్సరాలు గడిచినా ఒక్క పంప్‌హౌస్‌ను సక్రమంగా నడపలేకపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా మంత్రుల నిరక్ష ్యల్ల వల్ల వరంగల్ ప్రాంత రైతులకు దేవాదుల నీళ్లు సరిపడా అందడం లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని, గోదావరి నదిలో నీరు ఉన్నప్పటికీ రైతులకు అందించడంలో విఫలమైందని ఆరోపించారు. ఒక సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తి చేసి రైతులకు నీరు అందించలేని అసమర్థ ప్రభుత్వం ఇదేనని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వ కాలంలో దేవాదుల ప్రాజెక్టు పనుల్లో 90 శాతం పూర్తయినా, ప్రస్తుత ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో ఒక్క శాతం పనులు కూడా చేయలేకపోయిందన్నారు. పంటకాలువల కోసం భూసేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాబోయే పరిషత్ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని, ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి ప్రాజెక్టు పేరుతో ములుగు జిల్లాలో పర్యటిస్తున్నారని నాగజ్యోతి తెలిపారు.

## గుజ్జుల రామ్ గోపాల్ రెడ్డిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి

ధర్మసాగర్ (వేలేరు)ఫిబ్రవరి 21:

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ పరిధి లోని వేలేరు మండ్నలపీచర గ్రామనికి చెందిన గుజ్జుల రామ్ గోపాల్ రెడ్డి ఇటీవల ఆనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య వారి ఇంటికివెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీచర గ్రామ సర్పంచ్ మరిజే అనిత నరసింహారావు మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ గుడికందుల ప్రశాంత్ 4వ వార్డ్ మెంబర్ కొలిపాక వెంకటేష్ కొయ్యాడ మహేందర్ మండల అధికార ప్రతినిధి మారబోయిన రాజు గౌడ్ మాజీ సర్పంచ్ ఏలూరి వీరయ్య సట్ల రవీందర్ మాజీ ఎంపిటిసి దేవరాజుల స్వరూప జంపయ్యా మాజీ కోఆప్షన్ జానీ ఎర్రగోళ్ళ ఎల్లయ్య ఆవునూరి శ్యామ్ పండుగ తిరుపతి మహమ్మద్ హరీఫ్ ఏలూరు కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడైజ్డ్ ఉప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు

తొర్రూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కె. మానస అన్నారు. డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అయోడిన్ సాల్ట్ ఉపయోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినీ, విద్యార్థుల ముందు అయోడిన్ కలిసి వున్న ఉన్న ఉప్పు నమూనా, అలాగే అయోడిన్ లేని ఉప్పు నమూనాల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు ప్రతినిత్యం ఉపయోగించడం వల్ల మెదడు పనితీరు చురుకవుతుందనీ, పిల్లల్లో శారీరక ఎదుగుదలకు దోహదపడుతుందని, అలాగే థైరాయిడ్ గ్రంథిని చురుకుగా ఉంచుతుందని తెలిపారు. ప్రతిరోజు విధిగా వంటకాల్లో తప్పనిసరిగా అయోడిన్ ఉప్పును వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హెచ్ ఎం స్వాతి, ఎం ఎల్ హెచ్ పి అనిల్, సాయికుమార్, రమేష్, ఉపాధ్యాయులు సరిత, సునిత, సంధ్యారాణి, ప్రవీణ్ కుమార్, శిరీష, యమున, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్ : సర్పంచ్ శోభన్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



గ్రామంలో దోమలను నివారించేందుకు ఫాగింగ్ చేయడం ఎంతో ముఖ్యమని శోభన్ అన్నారు. శనివారం అయ్యగారిపెల్లి గ్రామంలో దోమల నివారణ కోసం ఫాగింగ్ మిషన్ ను గ్రామ సర్పంచ్ మలిశెట్టి శోభన్ స్తానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు దోమల వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిసి ఫాగింగ్ మిషన్ తెప్పించినట్లు తెలిపారు.. ఈ మిషన్ పొగ రూపంలో ఔషధాన్ని పిచికారి చేసి దోమలను నశింపచేస్తుంది.. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించడానికి ఫాగింగ్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కొణతం వెంకన్న, బానోత్ సూర్య నాయక్, మార్క నరేష్, మాలోత్ భద్రు నాయక్, బొల్లు సంపత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ ఆడిట్ అభ్యంతరాలపై పిడి ఆగ్రహం

**రూ. 2.76 లక్షల రికవరీకి ఆదేశం**
**పిఆర్ పనుల రికార్డుల దాటవేత**
**గూడూరులో ఇజిఎస్ ఓపెన్‌ఫోరం**

గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఉపాధి హామీ సామాజిక తనిఖీలో బహిర్గతమైన పలు అభ్యంతరాలపై డిఆర్‌డిఓ పిడి మధుసూధనరాజు ఉపాధి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. గ్రామాల వారీ ఆడిట్ నివేదికల అభ్యంతరాల ఆధారంగా పంచాయతి కార్యదర్శులు, ఉపాధిహామి టిఎలు, ఎఫ్‌ఎలు, ఆపరేటర్ల నుండి రూ. 2.76 లక్షల రికవరీకి ఆదేశించారు. గూడూరు మండలంలో ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం కింద ఇజిఎస్, పిఆర్ శాఖల ఆధ్వర్యంలో రూ.12.50 కోట్ల వ్యయంతో చేపట్టిన 390 పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలో ఈ పనులు జరగగా ఈనెల 9 నుండి 20 వరకు గ్రామాల వారీగా విలేజ్ తనిఖీ బృందాలు ఆడిట్ నిర్వహించి గ్రామసభల ద్వారా అభ్యంతరాలు వెల్లడించారు. అంతిమంగా మండల స్థాయిలో శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక (ఓపెన్‌ఫోరం) నిర్వహించారు. ఈ ఓపెన్ ఫోరంకు హాజరైన డిఆర్‌డిఓ పిడి ముధసూధనరాజు సమక్షంలో గ్రామాల వారీగా ఆడిట్ అభ్యంతరాలను వివరించారు. వీటిపై ఆయా గ్రామాల ఉపాధిహామీ ఎఫ్‌ఎలు, టిఎలు, పంచాయతి కార్యదర్శులను పిడి ప్రశ్నించారు. కొన్ని గ్రామాల్లో బహిర్గతమైన అభ్యంతరాలపై సంబంధిత ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులపై పిడి అసహనం ప్రదర్శించారు. ఆడిట్ అభ్యంతరాలకు సంబంధించి గ్రామాల వారీగా రికవరీకి ఆదేశించారు. ఇందులో పెద్ద మొత్తం పంచాయతి కార్యదర్శుల నుండే కావడం గమనార్హం! డిఆర్‌డిఓ అందజేసిన వివరాల ప్రకారం పంచాయతి కార్యదర్శులకు రూ.182100,



ఫీల్డ్‌అసిస్టెంట్లకు రూ.60 వేలు, టిఎలు, ఇసి, ఆపరేటర్‌లకు కలిసి రూ.34209ల రికవరీ రాసారు. నిబంధనలకు విరుద్దంగా అదనపు చెల్లింపులకు సంబంధించి ఈ రికవరీ రాసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద పిఆర్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మొత్తం రూ.3.16 కోట్ల పనులు చేయగా ఇందులో రూ.22663లు వేజ్ కాంపోనెంట్ పోగా మిగిలిన మొత్తం మెటీరియల్ కాంపోనెంట్ కింద వెచ్చించారు. ఇందులో దాదాపు అన్నీ సిసి రోడ్డు నిర్మాణాలే ఉన్నట్లు తెలిసింది. అయితే సోషల్ ఆడిట్ సమయంలో ఈ చెల్లింపులు జరిపిన వాటికి పూర్తి స్థాయిలో రికార్డులను అందజేయలేదని ఆడిట్ బృందాలు తమ నివేదికల్లో తెలిపాయి. నిర్మాణ భాధ్యులకు చెల్లింపులు జరిపిన వాటికి కొన్ని పనులకు తప్ప ఎక్కువశాతం పనులకు రికార్డులు అందజేయలేదని ఆడిట్ బృందం ప్రతినిధి ఒకరు తెలిపారు. దీనిపై విలేకరులు అడిగిన దానికి డిఆర్‌డిఓ పిడి స్పందిస్తూ ఆడిట్ సమయంలో రికార్డులు అందజేయని వాటిపై పిఆర్ శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తామని, గత రెండు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి ఉంటున్నదని తెలిపారు. మండలంలో చేపట్టిన ఈ ఉపాధిహామీ 16వ సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరంలో ఎంపిడిఓ సత్యనారాయణ, డివిసిలు బండి మన్మోహన్‌రెడ్డి, నరేష్, సోషల్ ఆడిట్ ఎస్‌ఆర్పీ మహేశ్వర్, ఎపిఓ బన్సీలాల్, పలువురు సర్పంచ్‌లు, పిఆర్ ఎఇలు, టిఎలు, ఎఫ్‌ఎలు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వయం పరిపాలన

కేసముద్రం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

పీక్ల తండా శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా కలవల కాంప్లెక్స్ హెచ్‌ఎం బండారు నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వ గుణాలు, క్రమశిక్షణ, బాధ్యతాభావం వంటి విలువలను నేర్పించడానికి స్వయం పరిపాలన దినోత్సవాలు దోహదపడతాయన్నారు. ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, పాటలు, నృత్యాలు, ప్రసంగాలు వంటి కార్యక్రమాలు



విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తున్నాయని అన్నారు. ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు గనె పావన బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ డివి రమణ, ఉపాధ్యాయులు గనె యాదగిరి, గుగులోతు మైబు, గుగులోత్ శిరీష, గుగులోతు నీల పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర ఫర్నిచర్స్ ప్రారంభించిన ఏసీపి

ఫిబ్రవరి 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:కష్టపడేవారు ఎప్పటికైనా పైకి వస్తారని మంచి అభివృద్ధి చెంది సంఘంలో మంచి పేరు తెచ్చుకుంటారని కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి అన్నారు. స్థానిక హనుమకొండ పట్టణంలోని అలంకార్ సెంటర్లో శుక్రవారం శ్రీ ఉమామహేశ్వర ఫర్నిచర్స్ షాప్ ని కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అమ్మమ్మ ఊరైన కుందనపల్లి వాస్తవ్యుడు దేశెట్టి రమేష్ సొంతంగా ఉమామహేశ్వర ఫర్నిచర్ షాప్ ను పెట్టుకొని ప్రారంభోత్సవానికి పిలవగానే తను వచ్చానని, దానికి కారణం కష్టపడి పని చేసే వారిని ప్రోత్సహించడం



కోసం వచ్చానని అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పిలవగానే విచ్చేసి తన ఫర్నిచర్ షాప్ ను ప్రారంభించిన ఏసిపి ప్రశాంత్ రెడ్డికి తన తరపున, తన కుటుంబ సభ్యులందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే హనుమకొండ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ధరలకే గృహానికి సంబంధించిన ఫర్నిచర్ వస్తువులను అందిస్తానని, పేదవారికి ధనిక వర్గానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి సరసమైన ధరల్లో ఫర్నిచర్ ను అందిస్తానని అన్నారు. కాబట్టి హనుమకొండ పట్టణ ప్రాంత ప్రజలు, చుట్టుపక్కల ప్రాంత ప్రజలు తన యొక్క షాప్ విచ్చేసి ఫర్నిచర్ ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి రమేష్ తో పాటు దేశెట్టి విష్ణువర్ధన్, తూముల జగన్మోహన్, నామని సాయి కృష్ణ, దేశెట్టి కిష్టయ్య, దేశెట్టి సమ్మయ్య, వనం రాజేష్, సురాసి, రాజేష్ కట్ట, సంజీవ్,, పెనుకుల సదానందం తో పాటు స్థానిక వార్తా రిపోర్టర్ ఎం శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కర్నాటి శ్రీను కుమార్ కు అవార్డు

నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి21

ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా శనివారం రోజున అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు కవుల మహాసభలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథుల చేతుల మీదుగా ఘన సన్మానము, జ్ఞాపిక, ప్రశంసా పత్రము ను నిడమనూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కర్నాటి శ్రీను కుమార్ అందుకోవడం జరిగింది. చైర్మన్ శ్రీమతి పొడపాటి తేజస్వి, నాటక అకాడమీ చైర్మన్ శ్రీ గుమ్మడి గోపాలకృష్ణ తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్డి విల్సన్, బాలసాహితీ కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత శ్రీ నారం శెట్టి ఉమామహేశ్వర్, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిడమనూరు ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు శ్రీమతి చంద్రకళ, ఉపాధ్యాయులు టీ ఝాన్సీ, కే పూర్ణిమ, కే స్వాతి, ఏ స్వాతి, తోటి స్నేహితులు అభినందనలు తెలిపారు.




## సిహెచ్‌సిలో కాయకల్ప స్కీం సర్వే



గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఉత్తమ సేవలందించే ప్రభుత్వ ఆసుపత్రులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'కాయకల్ప' స్కీంకు సంబంధించి శనివారం గూడూరు సిహెచ్‌సిలో మూల్యాంకనం నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్‌సిని సందర్శించిన ప్రత్యేక బృందం స్కీం మార్గదర్శకాలననుసరించి పలు వివరాలను సేకరించింది. అంతర్గత, బాహ్య మూల్యాంకనాలు చేపట్టింది. ప్రధానంగా ఆసుపత్రి బ్రయట, లోపల పారిశుద్య నిర్వహణ, రోగులకు అందించే ఐపి, ఓపి సేవలు, మందుల అందుబాటు, రోగ నిర్ధారణలకు చేసే వైద్య పరీక్షలకు సంబంధించిన పనిముట్ల నిర్వహణ తీరు తదితర అంశాలపై సమగ్ర మూల్యాంకనం నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కాయకల్ప స్కీంలో భాగంగా ఉత్తమ సేవలందించే ఆసుపత్రులకు అవార్డులను ప్రకటించడం, ఆసుపత్రులను అభివృద్ధి పరచడం వంటి చర్యలు తీసుకుంటారు. ఈ క్రమంలో వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గూడూరు సిహెచ్‌సిలో కూడా శనివారం కాయకల్ప స్కీం సర్వేను నిర్వహించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న ఆధ్వర్యంలో సర్వే బృందానికి మూల్యాంకనానికి అవసరమైన సమాచారాన్ని అందజేసారు. కాగా ఈ సారి తమ ఆసుపత్రి కాయకల్ప స్కీం కింద అవార్డు పొందే అవకాశం ఉందని సూపరిండెంట్ ఆశాభావం వ్యక్తం చేసారు.

## వార్డు మెంబర్‌ను అగౌరవపరిచారని ఫిర్యాదు

గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

గూడూరు గ్రామపంచాయతి ప్రాంగణంలో నిర్వహించిన గ్రామసభలో మహిళా వార్డు సభ్యురాలిని అగౌరవపరిచారంటూ బిజెపి నాయకులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేసారు. గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు హాజరైన 10వ వార్డు సభ్యురాలు గుగులోతు వినోదను తోటి వార్డు సభ్యులతో కాకుండా వెనుక వరసలో కూర్చోబెట్టి అధికారులు అవమాన పరిచారని వినతిపత్రంలో ఆరోపించారు. మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన వారిలో గిరిజనమోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబు, బిజెపి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మేర్గు మల్లయ్య, పడాల నాగరాజు, వాంకుడోతు శ్రీనివాస్, దేసు సురేష్, అనిల్ ఉన్నారు.

## తాటికొండ.వినయ్ కుమార్(సన్నీ)కి శుభాకాంక్షలు తెలియజేసిన మాతంగి.ప్రవీణ్



కాజిపేట్ ఫిబ్రవరి21(ప్రభాత వార్త)

స్టేషన్ఘన్పూర్ మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైతాటికొండ.వినయ్ కుమార్(సన్నీ)నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాతంగి.ప్రవీణ్

# చదువుతోనే సమాజ అభివృద్ధి

### మహాముత్తారం జడ్పీ హైస్కూల్ పీటీఎం సమావేశంలో వక్తల పిలుపు

**మహాముత్తారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడుదోట్ల సురేందర్ అధ్యక్షత వహించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ మరియు పాఠశాల అభివృద్ధిపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

**చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు...**

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ 1వ వార్డు మెంబర్ నాగిడి మాంతక్క తల్లిదండ్రులను,



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. "తక్కువ కాలం కష్టపడితే, జీవితాంతం సుఖపడవచ్చున్నారు. చదువు అనేది ఎవరికీ నష్టం చేయదని, దానిని ఎంత పంచితే అంత పెరుగుతుందే తప్ప ఎప్పటికీ తరగదు" అని ఆమె పేర్కొన్నారు. ఈ లోకంలో చదువు వల్ల నష్టపోయిన వారు ఎవరూ లేరని, కేవలం విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులు చదువును భారం (కష్టపడి) గా కాకుండా, ఇష్టం తో చదవాలని ఆమె పిలుపునిచ్చారు.

**సమష్టి కృషితోనే ఫలితాలు...**

ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోరారు. ఉపాధ్యాయులు బోధించే అంశాలను విద్యార్థులు శ్రద్ధగా గమనించాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు లావుడియా ప్రకాష్, హట్కర్ దేవి సింగ్, జటోత్ రామ్ సింగ్, భూక్యా మంజుల, రఘుపతి రెడ్డి, జయ, మధుకర్ రావులతో పాటు యూనిఫామ్ ఏజెన్సీ మెంబర్లు, వివిధ గ్రామాల నుండి వచ్చిన తల్లిదండ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దంతాలపల్లిలో మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు

### నీటి ఎద్దడి నివారణే లక్ష్యం
### వేసవి దృష్ట్యా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి
### చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి
### స్వచ్ఛమైన నీటి కోసం వాటర్ ట్యాంక్ పరిసరాల శుభ్రత

**కాటారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

కాటారం మండలం చిదినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దంతాలపల్లి గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు గ్రామ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది.



శనివారం దంతాలపల్లి వాటర్ ట్యాంక్ వద్ద పేరుకుపోయిన పిచ్చి మొక్కలను మరియు చెత్తాచెదారాన్ని పంచాయతీ సిబ్బందితో కలిసి తొలగించారు. ట్యాంక్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

**నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు..**

రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులకు నీటి ఇబ్బందులు కలగకుండా మిషన్ భగీరథ పైపులైన్లకు ఉన్న లీకేజీలను గుర్తించి యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేయించారు. గత కొంతకాలంగా పైపులైన్ సమస్యలతో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుండటంతో, సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి స్వయంగా పర్యవేక్షి ంచి ఈ రిపేరు పనులు పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేసవిలో గ్రామస్తులకు ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా నిరంతరం పర్యవేక్షి స్తామని సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## అంబట్ పల్లిలో గుడుంబా స్థావరాలపై దాడులు

### ఆరుగురిపై కేసు నమోదు
### 40 లీటర్ల గుడుంబా స్వాధీనం
### గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు
### మహాదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ హెచ్చరిక

**మహాదేవపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అంబట్ పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కే. పవన్ కుమార్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. అంబట్ పల్లి గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన వావిలాల లక్షి ్మ, బీసుల జయ, శ్యామల యశోద, మీనుగు కేశవ్, జీడి సమ్మయ్య అనే వ్యక్తుల వద్ద నుండి మొత్తం 40 లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారు చేసినా లేదా విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు.

## నల్లెల్ల కుమారస్వామికి ఘన నివాళి

### మూడో వర్ధంతి సందర్భంగా మంత్రి సీతక్క స్మరణ

**ములుగు ప్రభాత వార్త,**

ములుగు జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దివంగత నల్లెల్ల కుమారస్వామి మూడో వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క ఆయన నివాసానికి వెళ్లి ఘనంగా నివాళులు అర్పించారు. కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను మంత్రి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో నల్లెల్ల కుమారస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజలకు అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన గుర్తుండిపోతారని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## సందడిగా ఎంజీఎం సవ్వడి

**భూపాల్లి రూరల్(గణపురం), ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:**



మండలంలోని చెల్పూర్ లోని ఎంజీఎం ప్రైవేట్ పాఠశాలలో శనివారం నిర్వహించిన సవ్వడి కార్యక్రమం సందడిగా సాగింది. పాఠశాల 12 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సవ్వడి కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ఐఎస్ఐ వైస్ ప్రెసిడెంట్ జెఎస్ పరంజ్యోతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవ్వడి లాంటి ప్రోగ్రామ్స్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచుతాయన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. వార్షికోత్సవం సంబరాల్లో భాగంగా చిన్నారులు చేసిన డ్యాన్స్ వీక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన స్కిట్స్ కట్టిపడేశాయి. ఎంజీఎం కరస్పాండెంట్ సతీష్, ప్రిన్సిపాల్ మధుకర్, డైరెక్టర్లు శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి కూలీల హాజరుశాతం పెరిగేలా చూడాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**




మహాత్మగాంధీ ఉపాధి హామి పథకంలో కూలీల హాజరుశాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొతో కలసి మాట్లాడుతూ ఉపాధిహామి కూలీల సమీకరణ గ్రామ పంచాయతీ కార్యదర్శి బాధ్యత అని పంచాయతీ కార్యదర్శి అలసత్వం వహించరాదని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీలలో 100శాతం బ్యాగ్ ఫిల్లింగ్, విత్తనాల డిబ్లింగ్ జరుగాలన్నారు. మహాత్మ గాంధీ ఉపాధి హామి పథకం కింద మంజూరు చేయబడి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టబడిన పనులన్ని వెంటనే మొదలు పెట్టాలని, ఇప్పటికే పూర్తి అయిన పనులన్ని ఆన్‌లైన్‌లో కంప్లీట్ అని చూపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్‌రాజు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహఖ అధికారి పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఆయా మండలాల పంచాయతీరాజ్ అధికారులు, ప్రొగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలన

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త**



కన్నాయి గూడెం మండలంలో ఉన్న దేవాదుల ప్రాజెక్టు సందర్శనకు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి పరిశీలించారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్నాయిగూడెం దేవాదుల ప్రాజెక్ట్ పరిశీలన పర్యటన సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాజెక్ట్ ఆవరణలో అధికారుల సమావేశ ప్రాంతాన్ని , హెలిపాడ్, గోదావరి నది వ్యూ పాయింట్ ను పరిశీలించి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఇరిగేషన్‌ఈ ఈ శంకరయ్య, నారాయణ, ఆర్ డి ఓ వెంకటేష్, డి పి ఓ వెంకయ్య ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.